చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి 3


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 27-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 153 | పేజీలు: 4 | వెల: రూ.1/-


ట్రాక్టర్ తో పొలము దమ్ము చేస్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి 6

# స్థానిక ఎన్నికల కసరత్తులో సీఎం రేవంత్

- త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణకు సిద్ధం
- స్థానిక ఎన్నికలపై అధికారులతో సమీక్ష
- త్వరలోనే వివరాలు వెల్లడించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్,జూలై26((** నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. దీనికితోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెం పునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమ వుతున్న తీరును

మిగతా 2వ పేజిలో..



# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం

మిగతా 2వ పేజిలో..



పంపులు మీరు ఆన్ చేస్తారా..

## మమ్ములను చేయమంటారా?

- అసెంబ్లీ ముగిసేలోగా కాళేశ్వరం పంపులు ఆన్ చేయండి
- లేకుంటే రైతులతో వచ్చి మేమే ఆన్ చేస్తాం
- కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు
- రోజుకు 2 టిఎంసిలు ఎత్తి పోసే అవకాశం
- ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు
- కాళేశ్వరంపై సర్కార్‌కు కెటిఆర్ అల్టిమేటమ్
- బిఆర్ఎస్ బృందంతో కలసి పంపుహౌజుల పరిశీలన

హైదరాబాద్,జూలై26(( నిజం చెపుతాం న్యూస్ )

వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు.

మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరం వ్యయం అడ్డగోలుగా పెంచారు



- మేడిగడ్డ పంపింగ్‌తో భారీ నష్టం జరిగే ప్రమాదం
- పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు
- కొట్టుకుపోతే భద్రాచలం సహా 44 గ్రామాలు మునక
- రూ.94 వేల కోట్లు ఖర్చుతో కేవలం 93 వేల ఎకరాల ఆయకట్టు
- చేసిన తప్పిదాలకు కెసిఆర్, కెటిఆర్‌లు క్షమాపణలు చెప్పాలి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2

## భగవంతుని సేవలో అందరం పాలుపంచుకుందాం...

- దేవదేవుని ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలి
- టీటీడీ నిత్యాన్నదాన పథకానికి కూరగాయల అందజేత
- దాతలను అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

విజయవాడ,జూలై26(( నిజం చెపుతాం న్యూస్ )

సమాజంలో వివిధ వర్గాల వారు భగవంతుని అనుగ్రహం కోసం చేస్తున్న ఆరాధనతో సమానమైన సంతృప్తి లక్షలాది మందికి అన్న ప్రసాదం అందిస్తున్న స్వామివారి నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు అందించడంలో కూడా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ హోల్సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

## రైతు రుణమాఫీపై కొత్త తంటా

- ఇచ్చిన డబ్బులు మిత్తిలకే పోతున్నాయి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,జూలై26(( నిజం చెపుతాం న్యూస్ )

రైతు రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాట తప్పి.. ఆలస్యం చేయడం వల్ల రైతులకు కొత్త సమస్యలు మొదలయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఏడు నెలల వడ్డీపై రైతులను బ్యాంకులు వేధిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించిన రైతులకు అండగా నిలబడాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

మిగతా 2వ పేజిలో..

## కేంద్ర రాజకీయాల్లో జగన్, కెసిఆర్ చక్రం తిప్పే అవకాశం తప్పడంతో కొత్త ఎత్తులు

- బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్ దగ్గరకు జగన్
- మారుతున్న రాజకీయ సమీకరణాలు

న్యూఢిల్లీ,జూలై26(నిజం చెపుతాం న్యూస్

కేంద్రంలో మూడోమారు అధికారం దక్కించుకున్న బిజెపి రాజకీయ దోబూచు లాడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలతో లోపాయకారి

ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు ఎంపిలు ఉన్నారు. రాజ్యసభలో బిజెపికి బలం లేదు. అందువల్ల వీరిని చేర్చుకుంటారన్న ప్రచారం ఉంది. అలాగే లోక్‌సభలో కూడా బిజెపికి సంపూర్ణ మెజార్టీ లేదు. అందువల్ల రానున్న కాలంలో అక్కడా బలం పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పుడు వైకాపాకు చెందిన ఎంపిలు నలుగురు బిజెపిలోకి వెళతారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇరు పార్టీలకు ఇది అవసరం కనుక అలా జరగవచ్చు.

మిగతా 2వ పేజిలో..



## అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

**తిరుగు ప్రయాణపై స్పష్టత ఇవ్వని నాసా**

టెక్సాస్,జూలై26 (నిజం చెపుతాం న్యూస్ )అమెరికా-భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఇంకా అంతరిక్ష కేంద్రంలోనే ఉన్నారు. ఆమె రాక

మిగతా 2వ పేజిలో..

## సైనికుల త్యాగాలను దేశం మరవదు

- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
- షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం



లద్దాఖ్,జూలై26 నిజం చెపుతాం న్యూస్ )

దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ

మిగతా 2వ పేజిలో..

## కలెక్టర్ సార్ ....మా బడికి గురువు కావాలి

మిగతా 5వ పేజిలో..

# కేంద్ర రాజకీయాల్లో జగన్, కెసిఆర్ చక్రం తిప్పే అవకాశం తప్పడంతో కొత్త ఎత్తులు





➢ మొదటి పేజీ తరువాయి

కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలతో లోపాయకారి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు ఎంపిలు ఉన్నారు. రాజ్యసభలో బిజెపికి బలం లేదు. అందువల్ల వీరిని చేర్చుకుంటారన్న ప్రచారం ఉంది. అలాగే లోక్‌సభలో కూడా బిజెపికి సంపూర్ణ మెజార్టీ లేదు. అందువల్ల రానున్న కాలంలో అక్కడా బలం పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పుడు వైకాపాకు చెందిన ఎంపిలు నలుగురు బిజెపిలోకి వెళతారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇరు పార్టీలకు ఇది అవసరం కనుక అలా జరగవచ్చు. ఈ క్రమంలోనే ఈ రెండు ప్రాంతీయ పార్టీల నేతు కూడా తమకు ఏది మేలో అన్న ఆలోచనలో సాగుతున్నారు. జగన్ ఢిల్లీ ధర్నాతో కాంగ్రెస్‌కు దగ్గర కావాలని చూస్తున్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది. అధికారంలో ఉండగా ఈ రెండు పార్టీలు కలసి నడిచారని అందరికీ తెలుసు. బీఆర్ఎస్, వైసీపీకి వచ్చే ఎంపి సీట్లతో ఢిల్లీలో చక్రం తిప్పవచ్చని రెండు పార్టీల నేతలు అనుకున్నారు. గతంలో ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఏపీకి ప్రత్యేకహోదా కోసం పోరాడతానని కేసీఆర్ కూడా చెప్పారు. అయితే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు దెబ్బ తగిలింది. ఢిల్లీ రాజకీయ పరిణామాలు వీరి పార్టీలకు ఎప్పుడూ అనుకూలంగా మారలేదు. దీంతో అవకాశం కోసం ఎదురు చూస్తూ వచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసం వైసీపీ నేతలు గట్టిగానే ప్రయత్నించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. ఏపీలో వైసీపీ గెలుస్తుందని తమకు సమాచారం ఉందని కెసిఆర్, కెటిఆర్‌లు పదే పదే ప్రచారం చేసినా ..వైసీపీకి కాలం కలిసి రాలేదు. దీంతో జాతీయ రాజకీయల్లో వీరికి పాత్రేమీ లేకుండా పోయింది. బీఆర్ఎస్, వైసీపీలకు ఇప్పుడు తమకో అండ ఉండాలని జాతీయ స్థాయిలో ఎవరి రాజకీయాలు వారు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ అని వార్యంగా బీజేపీకి దగ్గరవుతోంది. అంతే అనివార్యంగా కాంగ్రెస్‌కు జగన్ దగ్గరవుతున్నారు. బీజేపీ నుంచి తన పార్టీకి పొంచి ఉన్న పెనుముప్పు నుంచి తప్పించుకునేందుకు, కవితను జైలు నుంచి బయటకు తెచ్చేందుకు బీఆర్ఎస్ కు మరో మార్గం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అందుకే బీజేపీతో విలీన ఫార్ములాపై చర్చించి వచ్చారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే బీజేపీపై విమర్శలు చేయడం లేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. బడ్జెట్‌పైనా నోఉ మెదపకపోవడం అంతులో భాగమే అంటున్నా... బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ రాలేదని రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు కానీ బీజేపీని పల్ఎలెత్తు మాట అనడంలేదు. అసెంబ్లీలోనూ అదే వరుస. రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడుతూ.. చీల్చి చెండాడుతానని అటున్న కేసీఆర్ .. కేంద్రంపై నోరు మెదపడం లేదు. వైసీపీ ఇప్పుడు కాంగ్రెస్ కూటమి వైపు వెళ్తోంది. షర్మిల రూపంలో ఏపీ కాంగ్రెస్ వైసీపీకి ముప్పుగా మారుతుందన్న స్పష్టత రావడంతో కాంగ్రెస్ కూటమి వైపు వెళ్లిపోతున్నారు. ఇండీ కూటమి వైపు వెళ్లానని చెప్పడానికే ఆయన ఢిల్లీ ధర్నాను ఉపయోగించుకున్నారని ఎవరికైనా అర్థమవుతుంది. అన్నీ ఆలోచించే జగన్ ఇండీ కూటమి నేతల మద్దతు తీసుకున్నారు. బీజేపీకి ఆయన మరోసారి దగ్గరయ్యే అవకాశాలు లేవు. మొత్తంగా బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్÷-కు చేరువగా జగన్ రాజకీయాలు సాగుతున్నాయని చెప్పవచ్చు. రాజకీయాల్లో శతృత్వం ఉండదు కనుక ఎవరు ఎవరినైనా ఆదరించవచ్చు.

# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం

- **భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా నిర్ణయం**
- **ప్రజాభిప్రాయంతో పాటు...అఖిలపక్షంలో చర్చ**
- **అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు**
- **అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

హైదరాబాద్,జూలై26 ( నిజం చెపుతాం న్యూస్ )

ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.

# కాళేశ్వరం వ్యయం అడ్డగోలుగా పెంచారు

హైదరాబాద్,జూలై26( నిజం చెపుతాం న్యూస్ )

కమిషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారని అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్ట్‌ల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమీషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు.

## అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

➢ మొదటి పేజీ తరువాయి

మరింత ఆలస్యం అవుతున్నది. ఇప్పటికే ఆమె తిరుగుప్రయాణం నెల రోజుల ఆలస్యమైంది. తిరిగి భూమికి వచ్చే బోయింగ్ వ్యోమనౌకలో సమస్యలు తలెత్తడంతో .. ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ .. స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకున్నారు. అంతరిక్ష కేంద్రానికి వెళ్లి జూన్ మధ్యలోనే తిరిగి రావాల్సిన ఇద్దరు వ్యోమగాలు.. బోయింగ్ వ్యోమనౌకలో థ్రస్టర్ ఫెయిల్యూర్‌తో అక్కడే ఉండిపోయారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో.. హీలియం వాయువు లీకవుతున్నట్లు కూడా గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు వ్యోమగాములను నాసా అక్కడే ఉంచేసింది. వ్యోమగాములు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదని, ఇంకా ఆ తేదీని నిర్ణయించలేదని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ తెలిపారు. స్టార్‌లైనర్‌లోనే విల్మోర్, విలియమ్స్‌ను తీసుకురావడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో.. బ్యాకప్ ఆప్షన్లను కూడా పరిశీలిస్తున్నట్లు స్టిచ్ వెల్లడించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా కూడా వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాసా వద్ద ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటాయన్నారు. స్టార్‌లైనర్‌లో ఉన్న అయిదు థ్రస్టర్లు విఫలం అయ్యాయని, జూన్ ఆరవ తేదీన స్పేస్‌స్టేషన్‌తో డాకింగ్ సమయంలో ఈ సమస్య వచ్చినట్లు ఇంజినీర్లు చెప్పారు. దీంట్లో నాలుగు థ్రస్టర్లను రీయాక్టివేట్ చేసినట్లు నాసా పేర్కొన్నది. స్టార్‌లైనర్‌లోని థ్రస్టర్లను ఈ వారం చివరలో పరీక్షిస్తామని, మరింత డేటా సేకరించి సమీక్ష నిర్వహించనున్నట్లు బోయింగ్ అధికారి మార్క్ నప్పి తెలిపారు.

## స్థానిక ఎన్నికల కసరత్తులో సిఎం రేవంత్

➢ మొదటి పేజీ తరువాయి

రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

## సైనికుల త్యాగాలను దేశం మరవదు

➢ మొదటి పేజీ తరువాయి

విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్దానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు.

## పంపులు మీరు ఆన్ చేస్తారా.. మమ్ములను చేయమంటారా?

➢ మొదటి పేజీ తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వంరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

## రైతురుణమాఫీపై కొత్త తంటా

➢ మొదటి పేజీ తరువాయి

ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ పక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధం లో ప్రజలు వ్యాపారస్తులు భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 26(నిజం చెపుతాం). "నేనునామిర్యాలగూడ"కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి అందరూ సహకరించాలి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిర్యాలగూడలోని ప్లాస్టిక్ కవర్స్ హెూల్సేల్ వ్యాపారులు, కూరగాయలు మరియు ఇతర వ్యాపారులను కలుసుకొని, ప్లాస్టిక్ కవర్ల వాడకం మరియు అమ్మకాలను పూర్తిగా నిషేధించాలి అని సూచించారు.ఆగస్టు 1వ తేదీ నుండి ప్లాస్టిక్ కవర్స్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, ఆగస్టు 7వ తేదీ వరకు మిర్యాలగూడ మార్కెట్ లో ప్లాస్టిక్ కవర్స్ లేకుండా చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంటుందని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ వరకు మిర్యాలగూడ నియోజకవర్గం ప్లాస్టిక్ కవర్ల రహితంగా మారాలని లక్ష్యంగా ముందుకు వెళ్లాలి అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర స్థానిక అధికారులు కూడా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కవర్లను నిషేధించడంలో, వ్యాపారులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులై మిర్యాలగూడను ప్లాస్టిక్ కవర్ల రహిత నగరంగా మార్చాలని మనందరి లక్ష్యం అని అన్నారు

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ మాధవరెడ్డి సహకారంతో లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బోదుల వెంకులు భార్య బోదుల రాజమ్మకు 15,000/–వేల రూపాయలు మరియు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త ఆల్మాస్ పేట గణేష్ భార్య ఆల్మాస్ పేట మాధవికి 15000/–వేల రూపాయలు ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం మరియు నల్ల నరసింహ చేతుల మీదుగా శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరగాని లింగస్వామి,ఊదరి యాదయ్య, లింగారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి వెంకట్ రెడ్డి, భగవంత రెడ్డి మరియు కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, గుర్రం మోహన్ రెడ్డి,ఎర్రగుంట నరసింహ,గడ్డం అశోక్,మాచర్ల సంతోష్ కుమార్,ఏల మురళి, ఎర్రగుంట శంకర్, పొట్టబత్తిని వాసుదేవ్, పొట్టబత్తిని పురుషోత్తం, మాశం వెంకటేష్,ఊదరి వెంకటయ్య,ఉబ్బు శంకరయ్య,పుష్పక మల్లేష్,రసాల నరసింహ,అల్మాస్ పేట మహంకాళి,ఊదరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డలను సురక్షితంగా ఇల్లు చేరుస్తున్న బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష వాహనం.



మిర్యాలగూడ ప్రతినిధి జులై 26(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణం, రామ్ నగర్ కి చెందిన గర్భిణీ మహిళలు ప్రియాంక గారు మరియు అఖిల గారు తమ కుటుంబ సభ్యులతో కలిసి మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రి నుండి సురక్షితంగా తమ స్వగృహానికి చేరారు. వారికి సహాయపడిన బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష అంబులెన్స్ సేవలు వారి కష్టాలను తీరుస్తున్నాయి.వారి కుటుంబ సభ్యులు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష అంబులెన్స్ చాలా మంది పేదింటి ఆడపడుచులకు అత్యవసర సమయంలో ఎంతో మేలు చేస్తుందని వారు ప్రశంసించారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్షతో కలవాలంటే: ఫోన్ నంబర్: 8282827777

## బైరోజు నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్లమోతు సాంబశివ రావు

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 26 (నిజం చెపుతాం)



మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన %దీ=వా% నాయకులు బైరోజు క్రాంతి కుమార్ గారి తండ్రి అయిన బైరోజు నర్సయ్య– (95 సంవత్సరాలు) వృద్ధాప్యంలో ఈ రోజు ఉదయాన్నే స్వర్గస్తులయినారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడు నల్లమోతు సాంబశివ రావు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగడా సంతాపాన్ని తెలియజేశారు.వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తీరంశెట్టి కోటేశ్వర రావు, రవి, బి ఆర్ ఎస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ జాతీయ చేనేత పురస్కార గ్రహీతను ఘనంగా సన్మానించిన మసనం ఫౌండేషన్ ప్రతినిధులు



చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కొయ్యలగూడెం గ్రామానికి చెందిన యువ చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్ ఉత్తమ జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన సందర్భంగా మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ప్రతినిధులు మరియు చేనేత ప్రతినిధులు గ్రామస్తులు శుక్రవారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కొయ్యలగూడెం గ్రామ చేనేత ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కర్నాటి మహేష్ ను అభినందించడం మాకు ఎంతో గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీనివాస్, ప్రతినిధులు కోడి కృష్ణ,గుండు తిరుమలేష్, సంగిశెట్టి రఘు,వై. సతీష్,మసనం సిద్దయ్య,కోడి వెంకటేష్,కోడి అశోక్,ఏ.కుమార్,గోశిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు .. మరో అడుగు.. ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 26 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా విధానాన్ని మెరుగు పరిచే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రతీ నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ కి నిధులు విడుదల చేయాలని కోరడంతో... నల్గొండ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారిని సంప్రదించి అధికారులతో కలసి పాఠశాలను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయులతో మరియు విద్యార్థులతో కలిసి వారి అవసరాలను , సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్స్ కి పోటీగా రూపు దిద్దేందుకు కోటి రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేశారు.. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అంటారు అదే ఉద్దేశంతో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలి అనే లక్ష్యంతో మేము ఈ పాఠశాలను ఎంచుకోవడం జరిగింది... పాఠశాలలో కావాల్సిన లైబ్రరీ, కంప్యూటర్ లాబ్, సైన్స్ లాబ్ మరియు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటీ పడే విధంగా తీర్చి దిద్దుతామని అన్నారు.. అధికారులు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నారాయణపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉప్పల నాగరాజు ని గెలిపించండి



యూత్ కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్

సంస్థాన్ నారాయణపురం జూలై 26 (నిజం చెబుతాం): సంస్థాన్ నారాయణపురం మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ మండలంలోని వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ మండలంలో యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువకులని ఉత్సాహపరుస్తూ అనునిత్యం మండల కేంద్రంలో అందుబాటులో ఉండే యువ నాయకుడు ఉప్పల నాగరాజు ని నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించాలని భానోత్ కిరణ్ నాయక్ కోరారు.ఆగస్టు 5వ తారీఖు నుండి యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు,ఓటింగ్ మొదలవుతుంది అని సెప్టెంబర్ 5వ తారీఖు సభ్యత్యాలు,ఓటింగ్ చివరి తేదీ కావున 35 సంవత్సరాల లోపు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆన్లైన్లో సభ్యత్వం తీసుకుని ఓటింగ్ లో పాల్గొని ఉప్పల నాగరాజు కు ఓటు వేసి నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని విలేకర్ల సమావేశంలో బానోతు కిరణ్ నాయక్ అన్నారు.నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆన్లైన్లో నామినేషన్ వేసి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్నవారు ఉప్పల నాగరాజు,చిలువేరు శంకర్, మెగావాత్ రెడ్యానాయక్,గుజారి శ్రావణ్,సిలివేరు శివలింగం,మెరుగు యాదగిరి, పోలోజు సాయి,కొండా నవీన్ గౌడ్.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: గురుజా రామచంద్రం



మునుగోడు జులై 26 (నిజం చెబుతాం): గ్రామ శాఖ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ.రామచంద్రం

ఈరోజు పలివెల.గ్రామ శాఖ రాత్రి 8 గంటలకు ఆనగంటి నరసింహా ఇంట్లో గోస్కొండ మల్లేశ అధ్యక్షన గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి గురుజ. రామచంద్రం హాజరై వారు మాట్లాడుతూ గ్రామ శాఖ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని గ్రామ శాఖలే పార్టీకి పట్టుకొమ్మలని గ్రామ శాఖలే బలంగా ఉంటే మండలం గాని జిల్లా గాని ని రాష్ట్రంగానే దేశంగానే బలంగా ఉంటుందని గ్రామములో ప్రతి కార్యకర్త అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వర్గ స్వభావంతో సన్న కారు చిన్న కారు మధ్యతరగతి పేద ప్రజల పక్షాన నిలబడి వాళ్ళ హక్కుల కోసం మనం పని చేస్తే మన పార్టీని ప్రజలు ఆదరిస్తారని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని మనము మన పార్టీ నీతి నిజాయితీ పని చేస్తే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి దాకా మనదే విజయం అని వారన్నారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని అమలుపరచాలని కౌలు రైతులకు కూడా రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, శాఖ కార్యదర్శి గోస్కొండ కృష్ణయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు మాధవన్ సత్యమ్మ, జాన్ మాధవని నరసింహ, తదితరులు పాల్గొని నూతన గ్రామ శాఖ సహాయ కార్యదర్శిగా ఆనగంటి నరసింహ, ఎన్నిక వారితో పాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. విప్లవ అభివందలతో చాపల శ్రీను సిపిఐ మండల కార్యదర్శి

## వావిల్లపల్లి గ్రామంలో సాయి శ్రీ హెచ్.పీ గ్యాస్ సియస్సి సెంటర్



ప్రారంభించిన మాజీ ఎంపీపీ గుత్తా ఉమా చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం జులై 26 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వావిలపెల్లి గ్రామంలో శ్రీ సాయి హెచ్,పి సిఎస్ సి సెంటర్ నూతనంగా ఏర్పాటు చేశారు ఈ సెంటర్ ను నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సెంటర్ తొ గ్యాస్ వినియోగదారులకి వెంటనే రీఫిల్ బుక్ చేసుకొని తీసుకోవడం జరుగుతుందని, దీనివల్ల ప్రజలకు మెరుగైన హెచ్,పి గ్యాస్ సేవలు అందుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తా ప్రేమ్ చెందర్ రెడ్డి , బాలకృష్ణ,మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య,జక్కర్తి రాజు,శ్రీరాముల నరసింహ,పెద్దగోని స్వామి,జక్కయ్య సత్తయ్య,పున్నం మారయ్య,మైసయ్య, నరసింహ్మ,దుబ్బాక రవి, శ్రీకాంత్,సిఎస్సి గ్యాస్ సెంటర్ శ్రీరాముల రవి,తదితరులులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో బదిలీలు, పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం




చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల లక్కారంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం తమ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గత 11 సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తూ కుటుంబాలకు దూరంగా పనిచేస్తూ బదిలీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,తమకు వెంటనేబదిలీలు, పదోన్నతులు చేపట్టాలని,ఓలో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని మరియు హెల్త్ కార్డులు జారీచేసి ఖాళీగా ఉన్న పీజీటీ మరియు టీజీటీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దీపాజోషి, ఉపాధ్యాయులు,పిజిటి మరియు టిజిటి బృందం పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



కాన్స్టెన్సీ ఇంచార్జ్ జూలై 26 (నిజం చెపుతాం న్యూస్)

గుర్రంపోడ్ మండల కేంద్రం వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి రెడ్డి (రిటైర్డ్ హెడ్మాస్టర్) అనారోగ్యం కారణంగా బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న లినాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు మేకల వెంకటరెడ్డి, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, మధుసుదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, కూనూరి సైదిరెడ్డి, సిరాజ్, రమేష్, రేపాక లక్ష్మయ్య, బలరాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 26(నిజం చెపుతాం). బ్రతికి ఉన్నంత వరకు చేనేత సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేసిన ప్రగడ కోటయ్య దార్శనికుడు అని బీసీ జెఏసి అధ్యక్షుడు మారం శ్రీనివాస్,బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ అన్నారు. శుక్ర వారం మిర్యాలగూడ లో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాలులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు స్వర్ణయుగాన్ని చూసి, ఒకానొక దశలో కనీవినీ ఎరుగని రీతిలో ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత రంగాన్ని తన అలుపెరుగని ఉద్యమాల ద్వారా తిరిగి జవసత్వాలు తీసుకు వచ్చిన మహానుభావుడు శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు. రైతు బాంధవులు ప్రొఫెసర్ ఎన్.జి. రంగా శిష్యునిగా ఉంటూ మద్రాసు టెక్స్టైల్ కళాశాలలో శిక్షణ పొంది చేనేత సహకార రంగంలో ఉద్యోగంలో చేరి సహకార రంగ వృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. చేనేత వాణి అనే వారపత్రిక ద్వారా చేనేతల సమస్యలను రాష్ట్రమంతటా వినిపించారని గుర్తుచేశారు. 1952లో ఉమ్మడి మద్రాసు శాసనసభసభ్యుడిగా చేనేత వృత్తి పరిరక్షణకు ప్రగడ కోటయ్య ఎంతగానో కృషి చేశారన్నారు. 1950లో 75 రోజుల పాటు సత్యాగ్రహం నిర్వహించి, జైలు శిక్ష అనుభవించారన్నారు.ఈ కార్యక్రమంలో గంజి పాండు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్షిక బడ్జెట్,ప్రజా పాలన బడ్జెట్



కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ న్లాయణపురం,జూలై 26(నిజం చెపుతాం):– తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల జన రంజకమైన ప్రజా బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొనూరు జైపాల్ రెడ్డి కొనియాడారు.బడ్జెట్లో అభివృద్ధి,సంక్షేమ రంగాలకు సమ ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్ను ప్రవేశపెట్టిన తీరు అభినందనీయమన్నారు. వ్యవసాయం,సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 ఆరు గ్యారంటీలకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత నివ్వడం శుభసూచకం అన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి 12 పన్నెండు వేల రూపాయలు అందించడం హర్షనీయమన్నారు.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ గా 500 ఐదు వందలు చెల్లించడం మంచి నిర్ణయం అన్నారు.ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమార్క,కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.

## దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్



చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమానికి 33,124 కోట్లు కేటాయించిన సందర్భంగా చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి అని దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బక్క శ్రీనాథ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్,ఇప్ప వెంకటేష్,తగరం నాగరాజు,దొనకొండ కృష్ణ,చెరుకు లింగస్వామి,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్,దాసరి గణేష్,దొనకొండ జనార్ధన్,ఊదరి రవి, ఊదరి మహేష్,చెక్క పరమేష్,గోపి,బోయ నవీన్,ఎర్ర శ్రీధర్,మధన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## ఎస్సీల సంక్షేమానికి బడ్జెట్లో పెద్దపీట వేసినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,భట్టి విక్రమార్కకు, ధన్యవాదాలు



ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుబ్బాక నవీన్

సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం,జులై 26(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణ బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి 33 వేల కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారుమండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుబ్బాక నవీన్.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024బి25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో ఎస్సీల సంక్షేమానికి ఆర్థిక అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వాన్ని కొనియాడారు.ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మంత్రి మండలికి,దళితుల తరపున దుబ్బాక నవీన్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## పోలగాని వెంకటేష్ గౌడ్ కు ఘన సన్మానం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 26(నిజం చెపుతాం). హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో జాతీయ బీసీ నాయకులు రాష్ట్ర బీసీ నాయకులు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ చైర్మన్గా నియమితులైనందుకు భారీ ఎత్తున సన్మానం చేయడం జరిగినది భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు చేపట్టడానికి ఆర్ కృష్ణయ్య గారు నా వంతు సహకారం అందిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ గారు మరియు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు నూకపంగా మోహన్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జీవో 50 రద్దుచేసి చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి-



లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని గత మూడు రోజులుగా కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ ప్రధాన కార్యదర్శి,చౌటుప్పల్ కోర్టు బార అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయాలు నరి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ కు దగ్గరగా ఉండి సబ్ కోర్టు ఏర్పాటుకు అన్ని వసతులు కలిగి ఉండి సబ్ కోర్ట్ ఏర్పాటుకి సంబంధించిన 380 పైచిలుకు కేసులు చౌటుప్పల్ కోర్టులో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ 50ని తీసుకొచ్చి రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయడం సరైనది కాదని చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు కోసం నిరంతరం లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ తరపున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.నిరసన కార్యక్రమం అనంతరం ఆర్డిఓను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, టి.పరమేష్,జల్ల రమేష్,పి.పరమేష్,

మైపాల్ రెడ్డి,స్వాతి, వెంకటాచలం,ఎలమోని శ్రీను,నరసింహారెడ్డి, ఎస్.ఆర్ బిక్షపతి, శేఖర్,మోహన్,జంగయ్య శ్రీకాంత్ మరియు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్



చౌటుప్పల్,జులై26 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాప్ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుమొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,డిఈ రాములు,బస్ డిపో మేనేజర్ శ్రీనాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్,కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, దండ అరుణ్ కుమార్,కామిశెట్టి భాస్కర్,రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ శ్రీమతి ఉజ్జిని మంజుల, మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎన్ సి సి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్




ఆలేరు జులై 26 (నిజం చెపుతాం)

ఆలేరు ఎన్ సి సి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు కార్గిల్ విజయ్ దివస్ రజత్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ సి సి కాడెట్లకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల మాట్లాడుతూ భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం లాంటి కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్థాన్ ను ఓడించి,భారతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళు లు అర్పించే రోజు అని 1999వ సంవత్సరంలో కాశ్మీర్ లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్థాన్ ప్రయత్నించినప్పుడు ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుందని,ఆపరేషన్ విజయ్ గా పిలువబడే యుద్ధంలో మొత్తం 520 మంది భారతదేశ సైనికులు మరణించారని. సుమారు 3 నెలల పాటు ప్రపంచం లోనే ఎత్తైన ప్రదేశంలో జరిగిన ఈ యుద్ధం జులై 26న ముగిసిందని,అందుకే ఈ రోజును “కార్గిల్ విజయ్ దివస్” గా జరుపబడుతోందని అన్నారు.ప్రతీ పౌరుడు, ప్రతి విద్యార్థి జవానుల త్యాగాలను తలచుకొని స్ఫూర్తి పొంది దేశభక్తి అలవరచుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్,సీనియర్ ఉపాద్యాయులు యోగేశ్వర్ రావు,డా.పోరెడ్డి రంగయ్య,రావుల సత్యనారాయణ రెడ్డి,జె.సైదులు,పరమేశ్,నరేంద్రస్వామి,శంకర్ రెడ్డి,ఆర్.సైదులు,పూల నాగయ్య,మేఘరాజు,హేమలత,జ్ఞానప్రసూన,రాధిక,రోహిణి, సుజారాణి,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## దూది వెంకటాపురం గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో



రాజాపేట, జూలై26( నిజం చెపుతాం)

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామాన్ని జెడ్పి సీఈవో శోభారాణి శుక్రవారం సందర్శించారు.త్వరలో కేంద్ర బృందం వెంకటాపురం గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో డిపిఓ సునంద,ఎంపీడీవో నాగవేణి తో కలసి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వంటగది, మధ్యాహ్న భోజనం,అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. నర్సరీ లో పెరుగుతున్న మొక్కల పట్ల శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించి,రోడ్డు పక్కన చెట్లను నాటారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ సిబ్బంది హాజరు పట్టిక విధుల్లో ఉన్న ఉద్యోగుల విధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎంపీడీవో తో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇన్నారెడ్డి, ఎంపీవో కిషన్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, అంకితభావం, చిత్తశుద్ధి ఉపాధ్యాయ వృత్తికి చిహ్నాలు



వీడ్కోలు సమావేశంలో వెంకట్రాంనాయక్

అడవిదేవులపల్లి:జూలై 26(నిజం న్యూస్)

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ విద్యార్థుల మనోవికాసానికి పాటుపడుతూ, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులలో అంతర్గతంగా నికిడీకృతమై ఉన్న జ్ఞానాన్ని బయటికి తీసి వారిని ఉన్నత భావాలవైపు మళ్ళించడానికి కృషి చేయువాడే అసలైన ఉపాధ్యాయుడు.ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేయడానికి కావలసిన నూతన మార్గాలను అన్వేషిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు నూతన అంశాలను అందిస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా తోడ్పడే వారి అసలు సిసలైన ఉపాధ్యాయులు. ఇటీవల నిర్వహించిన బదిలీలో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల మొలక చర్ల నుండి పెద్దవూర మండలానికి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు వెంకటరామ్ గారి వీడ్కోలు సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వరలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణ అంకితభావం చిత్తశుద్ధితో విధులు నిర్వహించినప్పుడే ఇలాంటి గొప్ప గొప్ప సన్మానాలు అందుతాయని అదేవిధంగా సమాజంలో గౌరవ మర్యాదలు కూడా ఉంటాయని తెలియజేశారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుతూ వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్య పట్ల ఆకర్షితులై విధంగా తయారు చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేస్తుంది కావున గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన శ్రీమతి రమాదేవికి మరియు పదోన్నతి పొందిన గుర్రం గోపికి గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆమటి గురవయ్య, మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుమన్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ పిక్ల నాయక్, నేనావత్ రవి నాయక్, కరాంటోత్ రవి నాయక్, ధైధా వెంకయ్య, ప్రధానోపాధ్యాయులు స్టీవెన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీను ఆంధ్రయ్య లక్ష్మీ ప్రసన్న విజయలక్ష్మి కృష్ణయ్య వీరేష్ అటెండర్ మలుపు యేసు ఇంకా అనేకమంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

## లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, జూలై26 (నిజం చెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన వెసులుబాటు కల్పించారు.అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా. ఈవో భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఆగస్టు 9న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

ఆలేరు జులై 26 (నిజం చెపుతాం)

ఆగస్టు 9న ఢిల్లీ లో జరిగే మాదిగల మహా ధర్నా కార్యక్రమనికి మాదిగలు,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని ఆలేరు ఎం.ఆర్.పీ.ఎస్ మండల అధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగ పిలుపునిచ్చారు.ఏ.బి.సి.డి వర్గీకరణ చేయడంలో అన్ని పార్టీలు మదిగలతో దోబూచులాడుతున్నాయని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ఇప్పుడు మోసం చేసిందన్నారు.వర్గీకరణ చేసేదాకా ప్రభుత్వాలపై యుద్ధం చేస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య పిలుపు మేరకు ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగే మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సంగీ స్వామి,ముద్దెపాక రత్నాకర్,కృష్ణ,శ్రీను,మురళీ,సుంచు రాములు,లాజర్ రామచర్ల సిద్దులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత-రూరల్ పోలీస్ మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 26 (నిజం చెపుతాం)

ఉదయం 05.00 గంటలకు వెంకటాద్రిపాలెం లోని దిలావార్ పూర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ ఏపీ 24 డబ్ల్యూ 9137 అను నెంబర్ గల ఆటోలో అక్రమంగా సుమారు ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను తరలిస్తున్నారు. అట్టి ఆటోని పట్టుబడి చేసి ఆటో డ్రైవర్ ను విచారించగా తెలిపినాడు కదా తన పేరు ధనావత్ నాగు తండ్రి సైదా గ్రామం దంజ్యా తండ అని తెలిపి తాను ఏడు కోట్ల తండా వైపు గల వివిధ గ్రామాలలో తెల్ల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ దొరకు అమ్ముకొనుటకు గాను తన ఆటోలో తరలిస్తుండగా పోలీసు వారు పట్టుబడి చేసినారు అని ఒప్పుకున్నాడు తర్వాత అట్టి ఆటోను పిడిఎస్ బియ్యం ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని మిర్యాలగూడ రూరల్ పోలీస్ వారు తెలిపారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ట్రాక్టర్ తో పొలము దమ్ము చేస్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

మాడుగుల పల్లి మండలం జులై 26 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామ శివారులో మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి రైతు కూలీలతో కలిసి పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేస్తూ నాటేస్తున్న మహిళలతో కలిసి నాటు వేస్తూ వారు కష్టాలను అడిగి తెలుసుకున్నారు రైతులకు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మీకు ఎటువంటి ఆపద అయిన నేనున్నా అంటూ చెప్పాడు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ మరియు పుట్టల కృపయా చింతకాయల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సహకార సొసైటీ సేవలు రైతుల సద్వినియోగం చేసుకోవాలి




రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం.

డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 26 నిజం చెపుతాం

రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ. 2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ. 45 వేల చొప్పున రూ. 1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్ల నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ ....మా బడికి గురువు కావాలి.



పాఠశాల డుంబా కొట్టిన ఉపాధ్యాయులను... సస్పెండ్ చేయాలి

జేత్య తండా పాఠశాలలో గురువు కావాలని వేడుకుంటున్న విద్యార్థులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 26 నిజం చెపుతాం

కలెక్టర్ గారు మీకు దండం పెడతాం... మాది అసలే మారుమూల తండా మా స్కూలుకు పంతులు రావడం లేదు. దీంతో మేము చదువుకు దూరం అవుతున్నాం అంటూ విద్యార్థులు కలెక్టర్ ను రెండు చేతులెత్తి వేడుకుంటున్నారు ఇది ఎక్కడో కాదు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని జేత్య తండా పరిస్థితి శుక్రవారం జనం సాక్షి ప్రతినిధి తండాకు వెళ్లి పరిశీలించగా పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఉన్న ఉపాధ్యాయుడు హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఆడుకుంటున్న పరిస్థితి కనబడింది. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాఠశాల ప్రారంభం నుండి నేటి వరకు విధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాజరు కావడం లేదు .దీంతో తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన లాభం లేదని దీంతో తమ పిల్లలు చదువుకు దూరం కావాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అప్పుడప్పుడు ఎంఈఓ కార్యాలయంలో ఉన్న సి ఆర్ పి ని పాఠశాలకు పంపిన అట్టి సిఆర్పి సెలవు పెడితే అంతే సంగతులు గత మూడు రోజుల నుండి సిఆర్పి సెలవులో ఉండగా ప్రత్యామ్నాయంగా మరొక ఉపాధ్యాయుడిని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గాని, ఎంఈఓ గాని పంపకపోవడంతో విద్యార్థులు ఒక్కరే హాజరై చదువు సంధ్యలు లేక ఇంటికి వెళుతున్నారు . ఈ విషయాన్ని అధికారులకు విన్నవించిన ఉపాధ్యాయుడునీ నియమించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని తండావాసులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల నుండి ఒకరిని తమ పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపి తమ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు...

## వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళులు..




నేరేడు చర్ల 26 /నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శుక్రవారం నేరడుచర్లలో వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు., ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన కల్నల్ సంతోష్ బాబు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, అధ్యక్షుడు గెల్లీ లక్ష్మీనరసింహారావు, ప్రముఖ వ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య గుండా సత్యనారాయణ ఉప్పల పుల్లయ్య ఊటుకూరు నటరాజ్ ఓరుగంటి శ్రీనివాస్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఉప్పల కృపాకర్ పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేస్తున్న ప్రత్తి పంటను సందర్శించిన కేవీకే శాస్త్రవేత్తలు



పెన్ పహాడ్ జూలై 26 నిజం చెబుతా%ూ:

పెన్ పహాడ్ మండలంలో అధిక సాంద్రత పద్ధతిలు సాగుచేస్తున్న ప్రత్తి పంటను సందర్శించినట్లు కేవీకే శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సందర్శనలో భాగంగా ప్రస్తుతం ప్రత్తి పంట 45-50 రోజుల దశలో ఉన్నది. గత రెండు మూడు రోజులు వర్షాలు కురవడం, నేలలో తగిన తేమ ఉండటం వలన ప్రస్తుతం ఎరువులను వేసుకోవడం అనుకూలం మరియు వాతావరణం లో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన రసం పీల్చే పురుగులు అయిన పచ్చ దోమ, తెల్ల దోమ, పెను బంక గమనించడం జరిగింది. కావున వెంటనే వేప నూనె 5 మి.లీ. లీటరు నీటికి ఆసిఫెట్ 1.5 గ్రా లేదా ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా అసిటామీప్రైడ్ 0.2 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. అలాగే అధిక వర్షాలు కురవడం వలన ప్రత్తి పంటలలో వేరు కుళ్ళు మరియు మొదళ్ళ కుళ్ళు రావడానికి ఆస్కారం ఉంటుంది. కావున రైతు సోదరులు ఎప్పటికీ అప్పుడు వర్షపు నీటిని బయటకు తీసివేయాలి. ఈ సందర్శనలో భాగంగా కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సంతోష్, రైతులు సైదులు, వెంకన్న, మధు, లక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 సద్వినియోగం చేసుకోవాలి

లిసీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డాక్టర్ వీరేంద్రనాథ్

నిజం చెపుతాం బీసూర్యాపేట : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధుల బారినపడకుండా పడకుండా చూసుకోవాలని కందగట్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి వీరేంద్రనాథ్ తెలిపారు శుక్రవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(యస్) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామములో విద్యార్థులకు మానసిక వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్టీ ప్రభుత్వ బాలుర వసతి గృహములో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడారు విద్యార్థులు మానసిక వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి ప్రజలు పరిశుభ్రత పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ముఖ్యంగా టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా జ్వరాలు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు వైద్య సిబ్బందిని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాఖెండ్ కుమార్ హాస్టల్ వార్డెన్ లింగయ్య,ఏఎన్ఎం పూలమ్మ ,ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల పి. ఆర్ .టి .యు. మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం.



నేరేడు చర్ల 26 /నిజం చెపుతాం న్యూస్:

పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి సభ్యత నమోదు కార్యక్రమాన్ని జడ్పిహెచ్ఎస్ చింతకుంట్ల పాఠశాల యందు ప్రారంభించారు ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లా నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు కీసర ప్రసాద్ చందమల్ల వెంకన్న దాసరి శ్రీనివాస్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి మండల నాయకులు కొండయ్య కృష్ణారెడ్డి మాతంగి సైదులు కందిమల్ల సైదులు పాల్గొన్నారు పి .ఆర్. టి యు. మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలలో పిఆర్టియు సంఘం అవిరిల కృషి చేసిందని తెలియజేస్తూ ప్రతి ఉపాధ్యాయుడు పి. ఆర్. టి .యు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న డి ఏ ల పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పట్ల అదేవిధంగా నిరంతరం ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలను ఇప్పించుటలో కృషి చేసిందని తెలియజేశారు ఈరోజు మండలంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు కృషిచేసిన రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు ప్రాథమిక సభ్యులకు మండల శాఖ పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

## వీర యోధుల పురిటి గడ్డ... తుంగతుర్తి




సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

తుంగతుర్తి ప్రతినిధి జులై 26 నిజం చెపుతాం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది వీర యోధులను అందించిన పురిటిగడ్డ తుంగతుర్తి అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో పద్మశాలి భవన్లో జరిగిన విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనలో దొరలు, దోపిడీదారులు నిర్బంధ వసుళ్ళకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కావాలని వెట్టిచాకిరి అంతం కావాలని ఈ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ పోరాటంలో బొమ్మగాని ధర్మభిక్షం, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, దాయం రాజారెడ్డి, తొట్ల మన్సూర్, గుంటకండ్ల పిచ్చిరెడ్డి, మూల అనంతరెడ్డి, దొంగరి ముత్తులింగం లాంటివాళ్ళు విరోచిత పోరాటాలు మరవలేమన్నారు. నేటి పాలకవర్గాలు ఎన్నికలకు హామీలు పారదర్శకంగా అమలు చేయాలని గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు, రెండు పడకల గదులు ఇల్లు కట్టిస్తారని పేద ప్రజలు ఎదురు చూసి అలసిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వం గుర్తించి గృహ జ్యోతి పథకం అమలు చేయాలని అర్హులకు రేషన్ కార్డులు అందిస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరగలదని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ విభజన హామీలకు నిధులు కేటాయించకపోవడం రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రి పదవుల్లో ఉండి కూడా నిధులు తేవకపోవడం వారి చేతకానితనానికి అద్దం పడుతుందన్నారు. తక్షణమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి సిపిఐ జిల్లా సమితి సభ్యులు బూర వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారం లు మాట్లాడారు సిపిఐ మండల నాయకులు కోట రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ పాల్వాయి పున్నయ్య గిరిజన సమైక్య నాయకులు ప్రతాప్ సిపిఐ నాయకులు బానోత్ సతీష్ రవీందర్ రోశయ్య సత్యనారాయణ దేవేందర్ శ్రీనివాస్ గిరి రాజు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి..



బిసి ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

ఈనెల 28న హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్ నందు జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర స్థాయి విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారుశుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నాయుడు మాట్లాడుతూస్వాతంత్ర వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీలు గురైనంతగా ఎవరు కూడా వివక్షతకు గురి కాలేదని.. జెండాలు మారినా పాలకులకు బీసీల పట్ల వాళ్ళ నిర్లక్ష్య వైఖరి కొనసాగుతూనే ఉన్నదని... నేడు బీసీ వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ ఈ దేశంలోని బీసీలకు జరిగినది అన్యాయమే తప్ప న్యాయం జరగటం లేదని, జనాభాలో 56%గా ఉన్న బీసీలకు న్యాయం జరగలేనప్పుడు దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారుబీసీ జనగణల చేపట్టి జనాభా దామాషా ప్రకారం ఏ కులం వారి శాతం ఎంత ఉందో ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయ రిజర్వేషన్లు అంతే శాతం ఆయా కులాల వారికి కేటాయిస్తే బిజెపి పార్టీకి వచ్చే నష్టం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.బిజెపి పార్టీ దాని అనుబంధం మిత్ర పక్షాలు కూడా పచ్చి బీసీ వ్యతిరేక పార్టీలని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ చావుతప్పి కన్ను లొట్టపోయి చంద్రబాబు నాయుడు మీద బీసీ సామాజిక వర్గానికి చెందిన నితీష్ కుమార్ పైన ఆధారపడి ప్రభుత్వాన్ని అతి కష్ట %శీ%మీద నడిపిస్తున్నారని, రానున్న రోజుల్లో బీసీలు మరింత చైతన్య వంతమై బిజెపి పార్టీకి రాజకీయ సమాధి కట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈనెల 28వ తేదీ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇన్చార్జి ఎన్ బాల మల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాముల హాజరవుతున్నారని ఆయన తెలిపారు

## ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినాయి



గరిడేపల్లి జూలై 26 (నిజం చెపుతాం)

గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన చిలక స్వాతి అలియాస్ చడపంగు స్వాతి తండ్రి చడపంగు వెంకటేశ్వర్లు అను వ్యక్తి సర్టిఫికెట్లు పోయినాయని తెలియపరిచింది. గురువారం రోజు పొనుగోడు నుండి గరిడేపల్లి ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తుండగా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ మిస్ అయ్యాయి. కాబట్టి ఇట్టి నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ దొరికితే 9908485221 అను నెంబర్ కీ సమాచారం ఇవ్వగలరు. అని సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం అందిచడం జరుగుతుంది. అని గరిడేపల్లి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిలక స్వాతి తెలిపారు.

## స్వతంత్ర సమరయోధునికి నివాళి



పెన్ పహాడ్ మండలం జూలై 26 నిజం చెబుతాం:

అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు,రిటైర్డ్ టీచర్ బైరెడ్డి మట్టారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు

గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి

కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలుగోన్నారు ...

## 75 వ వన మహెూత్సవం సందర్భంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం.



కోదాడలో ఘనంగా వన మహెూత్సవం.

మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు-

కోదాడ,జూలై 26(నిజం చెపుతాం)

భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని 3, 5, 6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహెూత్సవం కార్యక్రమాన్ని కమిషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల. కోటేశ్వరరావు, చంద్రశేఖర్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటి ఇంటింటి కీ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు నాటాలని వాటి ద్వారా మనకు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు.వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు దరి చేరకుండా ఉండడానికి దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ. రాజ్యలక్ష్మి ఏఈ. అంజలి శానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి, ఈ భవాని, రవీందర్, నాగరాజు ఆశ వర్కర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పలు వార్డు మహిళలు పాల్గొన్నారు.

## కార్మికుల ఊసే ఎత్తని బడ్జెట్ కార్మికుల సంక్షేమాన్ని మర్చిన బట్టి విక్రమార్కలి




నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

పెన్ పహాడ్ జూలై 26 నిజం చెబుతాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-2025 బడ్జెట్ లో కార్మికుల గురించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం అన్యాయం అని చేసినా కేటాయింపులు పేపర్ వరకు పరిమితం కాకుండా ఖర్చు చేయాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు... రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు కార్మిక వర్గానికి ఏ మాత్రం ప్రయోజనం కలిగించే అవకాశం లేదన్నారు... కార్మిక సంక్షేమం మరచి పొయ్యారన్నారు... బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర లో ఉన్న హమాలీ కార్మికులకు సంక్షేమ అభివృద్ధి ఊసే ఎత్తక పోవడం అన్యాయం అన్నారు...వైద్య రంగం లో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు విషయాన్ని బడ్జెట్ లో చూపక పోవడం పేద వర్గాల కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు..జిల్లాకొక ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని , గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి నేరుగా వారి అకౌంట్ లోకి వెయ్యాలన్నారు..అసంఘిటిత రంగ కార్మికులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు..ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సాయి కుమార్, ఎల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు

## రిటైర్డ్ టీచర్ స్వతంత్ర సమరయోధుడు బైరెడ్డి మట్టారెడ్డి కి నివాళి

పెన్ పహాడ్ జూలై 26 నిజం చెపుతాం:

అనంతారం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ స్వతంత్ర సమరయోధుడు బైరెడ్డి మట్టారెడ్డి కి ఘన నివాళులు అర్పించిన జిల్లా టిఆర్ఎస్ నాయకులు

జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు గ్రహీత రైతు బిడ్డ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి స్వతంత్ర సమరయోధుడు రిటైర్డ్ టీచర్ 100 వసంతాలు పూర్తి చేసుకున్న బైరెడ్డి మట్టారెడ్డి (105) పరమపదించారు.

వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియలు పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, ఎంపీటీసీ మామిడి దేవతి పరంధాములు,మాజీ సర్పంచ్ లు, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,

సింగిల్ విండో చైర్మన్లు నాతాల జానకి రామ్ రెడ్డి, వెన్న సీతారామ రెడ్డి, చెన్ను శ్రీనివాస్ రెడ్డి,అన్నారం మాజీ సర్పంచ్ ధనియాకుల సత్యనారాయణ, .బిఆర్ఎస్ నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, పుట్ట సతీష్, మామిడి సతీష్, జింకల నాగార్జున తదితరులు నివాళులర్పించారు.

## మేడిగడ్డను సందర్శించిన మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



మాజీమంత్రి జగదీష్ రెడ్డి కామెంట్స్

సూర్య పెట్ జులై 26 నిజం చెప్పు తా ం

కాళేశ్వరం పై కాంగ్రెస్ చేసిందంతా దుష్ప్రచారమే. .రైతాంగానికి అందించేందుకు పుష్కలంగా నీళ్లు ఉన్నా.. ఇంత నిర్లక్ష్యమా..ఇప్పుడు నీళ్లు ఇస్తే వాళ్ల బాగోతం బయటపడతదనే భయపడుతున్నరు..ఎన్నికల ముందు కాళేశ్వరం అంతా కొట్టుకుపోయిందని వాళ్ళు చేసిన ప్రచారమంతా తప్పని తెలిపోతుందని పంటలు ఎండపెట్టింద్రు..ప్రస్తుతం 10 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నది..

గతంలో 28 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు రావడం జరిగింది..

అంత ప్రవాహం ఉన్నప్పుడే కాళేశ్వరం ప్రాజెక్టు చెక్కుచెదరలేదు..ఒక్క గేటు కొంత కుంగితేనే కాంగ్రెస్ ఎంతో దుష్ప్రచారం చేసి రాక్షసానందం పొందింది..

దానివల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఇంజనీర్లే చెపుతున్నారు..ఇప్పుడు కూడా నీళ్లు ఇచ్చేందుకు ఎలాంటి సమస్యలేదంటున్నరు..అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అబాసుపలువుతామని బయపడుతున్నరుఅసలు మనకు నీళ్లొచ్చే కన్నెపల్లి పంప్ హౌజ్ కాలేశ్వరానికి 20 కి.మీ పైన ఉన్నది.. అది ఎప్పటికీ లిఫ్ట్ చేస్తనే ఉంటది..సుందిళ్ళ, అన్నారంలో కొత్తగా ఏమైనా ఇబ్బందజేలొస్తాయనే ప్రచారంతో తప్పుదోవపట్టించారు..కాళేశ్వరం ప్రాజెక్టు గేట్లకు.. మనకు నీళ్లిచ్చే కన్నెపల్లి కు ఎత్తిపోయడానికి సంబంధమే లేదు..సంబంధం లేని సాకులతో కాంగ్రెస్ రైతాంగాన్ని మోసం చేస్తుంది..కాళేశ్వరం పై చేసిన దుష్ప్రచారానికి కాంగ్రెస్ రైతగానికి క్షమాపణ చెప్పి నీళ్లను అందించాలి..

## జీవో నెంబర్ 217 రద్దు చేసినందుకు సన్మానం



ఆదోని జూలై 26 (నిజంచెబుతాం)గంగపుత్ర మత్యకారుల జీవనోపాదికి వ్యతిరేక సంబందమైన గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 217 వారి జీవనాధారమైన చెరువులను ఇతరులు కూడా హక్కు కల్పిస్తూ జీవో ఇవ్వడం ద్వారా మత్స్యకారుల జీవనోపాధి అయిన చేపల వృత్తిని, ఇతరులకు కూడా హక్కును కల్పిస్తూ తెచ్చిన జీవోను, %చీణూ% కూటమి ప్రభుత్వం రద్దు పరచినందుకు నారా చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ , పురంధేశ్వరి లకు, మరియు ఆదోని కూటమి నాయకులకు సభ్యులకు, కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం రోజు గంగపుత్ర మత్యకార సంఘం తరపున ఉమాపతి నాయుడును సన్మానించడం జరిగినది. ఇందులో ధనాపురం శేషన్న (మత్స్యకార సంఘం డివిజనల్ గౌరవ అధ్యక్షులు). ఆయిల్ ప్రకాష్, టి నరేష్, బెస్త వీరేష్, బెస్తా మహానంది, బెస్త దీపక్, బెస్తా రామాంజిని, బెస్తా వీరాంజనేయ, బెస్త నాగేంద్ర, బెస్త తిక్కన్న, బెస్తా నరేష్,కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ డైరెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జి. వి. రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూలై 26..నిజం చెపుతాం న్యూస్..

ఇటీవలే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య విభాగం డైరెక్టర్ గా పదవిభాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.వెంకటేశ్వర్లును మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి. రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా రావు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ లో అత్యుత్తమ యూనివర్సిటీగా ఖ్యాతి గాంచిన నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా విభాగం నూతన డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో మరింత విశిష్ట సేవలు అందజేయాలని ఆకాంక్షించారు.అనంతరం డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రత్యక్ష విద్యావిధానంతో పాటు దూర విద్యా విధానంలో కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందజేయుటకు మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి. రావు విశేషమైన కృషి చేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో మోడరన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ పి. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్




పార్వతీపురం జూలై 26(నిజం చెపుతాం ప్రతినిధి) : దేశ రక్షణకు ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. భారతీయ యువమోర్చా, మాజీ సైనికుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన విజయ దివాస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యుద్ధంలో మరణించిన సైనికుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించి ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1999 జూలై 26వ తేదీన కార్గిల్ యుద్ధంలో మన సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా విజయ్ దివాస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ రక్షణకు సైనికులు తమ ప్రాణాలు అర్పించారని, పాకిస్తాన్ దురాక్రమణను త్రిప్పికొట్టారన్నారు. సైనికులు వారి కుటుంబ సభ్యులు చేసిన త్యాగాల ఫలితంగా దేశంలో లోపల మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. మనమంతా సైనికుల త్యాగాలను మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని, దేశ రక్షణ, అభివృద్ధికి యువత పాటుపడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారతీయ యువ మోర్చా ప్రతినిధులు, మాజీ సైనికులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడేరు డ్రైన్ లో గురపుడేక్క ను తక్షణమే తొలగించాలి.సిపిఎం .



పోడూరు/ ఆచంట.జులై 26,నిజం న్యూస్ ప్రతినిధి.

గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా తాడేరు డ్రైన్ ను ప్రక్షాళన చేపట్టకపోవడంతో అధిక వర్షాలకు ఆకుమడులు, ఊడ్చిన నాట్లు ముంపు బారిన పడి రైతులు అప్పులు పాలయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆచంట వేమవరం ఇసుక గురువు తాడేరు డ్రైన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో కౌలు రైతులు ఆందోళన చేపట్టారు. తాడేరు డ్రైన్ ను తక్షణమే ఆధునికరించాలని, నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ముంపు బారిన పడ్డ కౌలు రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన రైతులకు విత్తనాలు సబ్సిడీపై అందజేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ కాలువల ఆధునీకరణ చేపట్టకపోవడంతో ఆదిలోనే కౌలు రైతులకు హంసపాదు ఎదురైందన్నారు. తాడేరు డ్రైను పై ఆధారపడిన కొడమంచిలి,పెనుమంచిలి, ఆచంట వేమవరం, గ్రామాల్లో సుమారు 1000 ఎకరాల్లో సాగు అవుతున్నాయని ఈ డ్రైన్ ప్రస్తుతం గురపుడెక్క తూడు తో నిండి పోవటంతో మురుగనీరు ముందుకి పారకపోవడంతో ముంపునకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచంట వేమవరంలో సుమారు 50 ఎకరాలకు సంబంధించిన నారు ముడులు పూర్తిగా దెబ్బ తిన్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కౌలు రైతులు ఎకరాకు రు 10 నుంచి రు 12 వేల ఖర్చు పెట్టారని ప్రతి ఏటా ఇదే విధంగా వర్షాలకు కౌలు రైతులు నష్టపోతున్నారని వాపోయారు. కౌలు రైతులకి కౌలు కార్డులు లేకపోవడంతో బ్యాంకులో అప్పులు ఇవ్వడంక పోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో నర్సింహమూర్తి, తలుపూరి బుల్లబ్బాయి వెన్నపు ప్రసాద్ రావు, రైతులు బోమ్మిశెట్టి ఆదినారాయణ, కాంద్రేకులు హరిబాబు,గుత్తల సత్తి రాజు, కాపా వెంకటేశ్వరు లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత-రూరల్ పోలీస్ మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 26 (నిజం చెపుతాం)

ఉదయం 05.00 గంటలకు వెంకటాద్రిపాలెం లోని దిలావార్ పూర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ ఏపీ 24 డబ్ల్యూ 9137 అను నెంబర్ గల ఆటోలో అక్రమంగా సుమారు ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను తరలిస్తున్నారు. అట్టి ఆటోని పట్టుబడి చేసి ఆటో డ్రైవర్ ను విచారించగా తెలిపినాడు కదా తన పేరు ధనావత్ నాగు తండ్రి సైదా గ్రామం దంజ్యా తండ అని తెలిపి తాను ఏడు కోట్ల తండా వైపు గల వివిధ గ్రామాలలో తెల్ల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ దొరకు అమ్ముకొనుటకు గాను తన ఆటోలో తరలిస్తుండగా పోలీసు వారు పట్టుబడి చేసినారు అని ఒప్పుకున్నాడు తర్వాత అట్టి ఆటోను పిడిఎస్ బియ్యం ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని మిర్యాలగూడ రూరల్ పోలీస్ వారు తెలిపారు

## ట్రాక్టర్ తో పొలము దమ్ము చేస్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



మాడుగుల పల్లి మండలం జులై 26 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామ శివారులో మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి రైతు కూలీలతో కలిసి పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేస్తూ నాటేస్తున్న మహిళలతో కలిసి నాటు వేస్తూ వారు కష్టాలను అడిగి తెలుసుకున్నారు రైతులకు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మీకు ఎటువంటి ఆపద అయిన నేనున్నా అంటూ చెప్పాడు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ మరియు పుట్టల కృపయా చింతకాయల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి.

తుర్కపల్లి, జులై 26(నిజం చెపుతాం) :

రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే. అనురాధ కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ శాఖ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు బీమా లో రైతులందరినీ నమోదు చేయాలని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దోమల నిర్మూలనకై డ్రైడ్ క్యాంపు



ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం (నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ) 26.7.2024. నా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం జెకె నగర్ పంచాయతీ ఆఫీసు నందు డ్రైడ్ క్యాంపు నిర్వహించటం జరిగినది యొక్క క్యాంపు ఉద్దేశం వర్షాకాలం చేత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఎవరికైనా ఆరోగ్యం పట్ల ఏమైనా సమస్యలు ఉన్న డాక్టర్లను సంప్రదించవలసిన చెప్పుటకై మరియు ఇంజక్షన్లు మందులు కూడా ఇవ్వడం జరిగింది యొక్క క్యాంపుకు ముఖ్యమైన గా డాక్టర్ నీస్మ మరియు సెక్రెటరీ పద్మ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు మరియు పంచాయతీ సిబ్బంది మరియు ఆశ వర్కర్ల సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్స్ మరియు రోగులు తదితరులు పాల్గొనడం జరిగినది

# కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ని వ్యతిరేకిస్తూ బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్లో నిరసన



**- మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రతినిధి సత్యనారాయణ:జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ ఇది కోటీశ్వరులకు శతకోటీశ్వరులకు తప్ప సామాన్య ప్రజలకు కాదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎంపీలు 8 మంది ఉండి కేంద్రం నుండి ఇద్దరు మంత్రులుగా ఉండి కూడా తెలంగాణకి ఎటువంటి బడ్జెట్లో లేకుండా చేసిన చరిత్ర ఘనత బిజెపి కేంద్ర మంత్రులకే దక్కుతుందని అన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి రెండు లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాల్సింది పోయి కేవలం 806 వేల కోట్లు మటుకే పరిమితం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం అందుకు దీన్ని దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల్ని వ్యతిరేకించాలని కోరారు అంతేకాదు నిరుద్యోగులు ఈ దేశంలో కోట్లాదిమంది ఉన్నారు ఎటువంటి బడ్జెట్లో నిరుద్యోగులకి లేకుండా చేసిన చరిత్ర బిజెపికి దాక్కుంది దేశంలో నిత్యవసర సరుకులు విపరీతంగా పెరిగిపోతున్నాయి కానీ సామాన్య ప్రజలకు బడ్జెట్ ఉపయోగపడే పరిస్థితి లేదు రైతంగానికి మద్దతు ధర లేకుండా బడ్జెట్లో ప్రవేశపెట్టిన మంత్రి నిర్మల సీతారాం ఇంత దారుణంగా మోడీ ప్రభుత్వం ప్రజల్ని ఆకలి కేకలకు పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు ప్రభుత్వాన్ని నిలుపుకునే విధంగా బీహార్ రాష్ట్రానికి గుజరాత్ రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్రానికి నిధులు ఇచ్చారు తప్ప ఈ దేశ ప్రయోజనానికి ఉపయోగపడే బడ్జెట్ కాదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన ఎస్.కె అబీదా భయ్యా రాము కనకం వెంకటేశ్వర్లు, పి చంద్రరావు, కమటం మరియమ్మ,బత్తుల ఏడుకొండలుబిగ్ బాస్ ఎంకమ్మ నాగమణి పద్మ రజిత మంజుల రామ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ లోని సుందరయ్య నగర్ లోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ లో కార్గిల్ విజయ్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా చిన్నారులకు సైనికుల దుస్తులు వేయించి దేశ రక్షణలో సైనికుల శౌర్యాన్ని వివరించారు. ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటారు, 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల శౌర్యాన్ని మరియు త్యాగాన్ని గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రమ, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి




**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాచలం జూలై 26 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లానుగంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదలచేశారు.జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణాచేస్తున్నట్లుగానీ,విక్రయిస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలియజేసారు.నిషేధితగంజాయిరవాణా,విక్రయం,వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామనితెలియజేసారు.జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:8712682133, 8712682135.

# ఏఎంసి కాలనిలో సమస్యలు పరిష్కరించాలి - ఐద్వా



భద్రాచలం జులై 26 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఏ ఎం సి కాలనిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కార్యదర్శిడి .సీతాలక్ష్మి ,జిల్లా నాయకులు నాదెళ్ళ లీలావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాలనీలో జరిగిన జనరల్ బాడీ సమావేశం సందర్భంగా తమ దృష్టికివచ్చిన సమస్యలపై వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలు మా ఐద్వా దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.కాలని వాసులు జూలై - సెప్టెంబర్ నెలల మొత్తం కాలని లోకి గోదావరి వస్తుందో అని అక్కడ కాలని వాసులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.అలాగే అక్కడ ఉన్న ప్రజలు ముఖ్యంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనిలో ప్రధానంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ లు ప్రతినెల సరిగ్గా రావటం లేదు అని ప్రజలు అందోళను చెందుతున్నారు .పక్క రాష్ట్ర అయిన ఆంధ్ర ప్రదేశ్ లో ఇంటింటికీ పింఛన్లు తీసుకొచ్చి ఇస్తున్నారు .కానీ తెలంగాణ రాష్ట్రం లో మాత్రం ఫించను సరిగ్గా రాకపోవటం వలన ప్రజలు ఫైనాన్సియల్ గా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రతి నెల 1వ తారీఖున పింఛను ఇంటింటికీ తీసుకురావాలి లేదా వాళ్ళ బ్యాంకు ఖాతాలో జమ చేయాలి అని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యటం జరిగింది.అలానే వర్షాకాలం సీజన్ విషపుజ్వరాలు ,మలేరియా ,డెంగ్యూ వంటివి వస్తాయి కాబట్టి ప్రతి కాలనిలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలి,భద్రాచలం లో దోమల విప్రితంగా పెరిగిపోయాయి కావున దోమల మందు ప్రతి కాలని లో కొట్టించాలి ,బ్లీచింగ్ చల్లించాలి ,మురికి కాలువలు పెరిగిపోతున్నాయి తక్షణమే ఆ మురికి కాలువలను శుభ్రం చేయాలి అని వారు పట్టణ అధికారులను డిమాండ్.చెయ్యటంజరిగింది.తక్షణమేఈసమస్యలుపరిష్కరిం చాలి .పరిష్కరించని యెడల ఐద్వా గా పెద్ద యెత్తున పోరాటాలు చేస్తాము అని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఐద్వా అధ్యక్షురాలు యు జ్యోతి, స్థానిక ప్రజలు సత్యవతి,కుమారి, రమ ,సుధ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత పులిగండ్ల మాధవరావు జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం, జూలై 26 నిజం న్యూస్కొ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్, గౌరవ శ్రీ పులిగండ్ల మాధవరావు గారి పుట్టినరోజుబిసందర్భంగా, పులిగండ్ల టీం ఆధ్వర్యంలో, తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఇల్లందు పట్టణం అయిత కాంప్లెక్స్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది, సుమారు కొద్దిసేపటి క్రితం వరకు 100 మంది రక్తదానం చేయడం జరిగినది, అనంతరం గౌరవ శ్రీ పులిగండ్ల మాధవరావు గారి పుట్టినరోజు వేడుకల గారి కేక్ కట్ చేయడం జరిగినది, రక్తదానం చేసిన వారికి మిత్రుల సహకారంతో, భోజనం కార్యక్రమం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు, పులిగండ్ల టీం యూత్ లీడర్ %ాఖ%.చోటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, నూకల మురళీకృష్ణ యాదవ్, చెన్నూరు కృష్ణ, ఎల్ కృష్ణ, ఎండి యాకూబ్, దళితరత్న మేకల శ్యాం మాదిగ, పులిగండ్ల గంగాధర్, ఈసం నరసింహారావు, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, వల్లకొండ శ్రీను, బాల ప్రసాద్, ములుగులూరి రమేష్ గౌడ్, పాలడుగు రాజశేఖర్, ఐలయ్య, %ఎణఖీజ% బ్యాంకు మేనేజర్, మరియు పులిగండ్ల అన్న యూత్ కమిటీ సభ్యులుబి సమంత, నిరంజన్, సిహెచ్ రఘు, సందీప్, సాదిక్ పాషా, సంకూరి సాంబమూర్తి, గురుబ్రహ్మ, నేలమర్రి నాగరాజు,

# చిరస్మరణీయుడు సంద్ర రామయ్య వారి పేరుమీద మెగా హెల్త్ క్యాంప్(వర్ధంతి) సంతాప సభ



జూలై 26(నిజం చెపుతాం న్యూస్): వైరా నియోజకవర్గ పరిధిలోనిజూలూరుపాడు లో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో చంద్ర రామయ్య 17వ వర్ధంతి సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ చంద్ర రామయ్య చిరస్మరణీయుడు,సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జూలూరుపాడులో మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన, భాగం హేమంతరావు,ఎస్కే సాబీర్ పాషా,పోటు ప్రసాద్ సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు చంద్రా రామయ్య17వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడులో మెగా హెల్త్ క్యాంప్ ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రారంభించారు,చంద్ర రామయ్య స్థూపం వద్ద17వ వర్ధంతి సభ నిర్వహించారు అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ చంద్ర రామయ్య పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని ప్రజాసమస్యల కొరకు శ్రమించాడని రైతు సంఘంనాయకుడిగా మండలంలో అనేక సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించారు చంద్ర రామయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారి స్మారక స్థూపంవద్ద పూలమాలవేసి నివాళులర్పించారు .సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్కే సాబీర్ పాషాపోటు ప్రసాద్ మాట్లాడుతూచంద్ర రామయ్య సగం జీవితం కమ్యూనిస్టు పార్టీకి త్యాగం చేశారని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మండలంలో పార్టీని అభివృద్ధి పదంలో నడపడంలో తన వంతు కృషి చేశారని చంద్ర రామయ్య వర్ధంతి రోజు ఈ మెగా హెల్త్ క్యాంపులో 500 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు,హెల్త్ క్యాంపు నిర్వహించిన సిపిఐ మండల సమితిని అభినందించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,చంద్ర నరేంద్ర కుమార్,సలిగంటి శ్రీను, చంద్రగిరి శ్రీనివాస్,తోట రామాంజనేయులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, సిపిఐ మండల కార్యదర్శిగుండే పిన్ని వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎస్.కెనాగుల్ మీరా,సిపిఐ నాయకులు,ఎల్లంకి మధు యాస రోశయ్య, సామేలు,తూముకోటయ్య, కొండ వీరయ్య,%ంఎ% చందు పాషా,తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పూర్తి చదువు - దేశ భవితకు వెలుగు



బోనకల్, జూలై, 26. నిజం చెపుతాం ఎఫర్ట్ సంస్థ బాలికల యొక్క చదువు ఆవశ్యకత గురించి నిర్వహిస్తున్న "పూరి పడాయి దేశ్ కి బలాయి" అనే క్యాంపెయిన్ లో భాగంగా బోనకల్ గ్రామం లోనీ హై స్కూల్ నందు యుక్త వయస్సు బాలబాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ మాట్లాడుతూ బాలికల యొక్క పూర్తి చదువు అనగా మాధ్యమిక మరియు ఉన్నత విద్యను ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసినప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల ఒక మంచి కుటుంబాన్ని నిర్వహించగలుగుతారని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్య ద్వారా మాత్రమే తమ భవిష్యత్తు గురించి నిర్ణయించుకునే శక్తి వస్తుందని, తమ కాళ్లపై తాము నిలబడే విధంగా అవగాహన కలుగుతుందని అన్నారు. విద్య ద్వారా వారు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా మరియు శారీరకంగా జరిగే అవరోధాలను తట్టుకోగలరని లేనట్లయితే బాల్య వివాహాలకు, లైంగిక పరమైన వేధింపులకు గురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు రాణి, అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలికల యొక్క పూర్తి విద్య గురించి "పూరి పడాయి దేశ్ కి బలాయి" అనే క్యాంపెయిన్ ను ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు శారీరక మరియు మానసిక అభివృద్ధికి ఉపయోగపడే జీవన నైపుణ్యాలను నేర్పించారు.

# స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ మరియు పెన్నులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎమ్మెల్యే పుట్టినరోజు



జూలై 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా ఉసిరికాయల పల్లి గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాల యందు,మోరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ %డ% పెన్నులు,ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు ఎస్సీ సెల్ నాయకులు,మేదరి వీర ప్రతాప్ (టోనీ)మరియు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఐలయ్య,చేతుల మీదగా అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులు రాచబండి నాగేశ్వరరావు,ఎక్స్ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు రచబండి నాగేశ్వరావు,బోడ రవి, పచ్చిపాల వెంకట్,మండల వెంకన్న,బాలు,బోడ బన్సి చౌహాన్,రాజేష్,వెంకట్,కమల్ హాసన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామ అభివృద్ధి కమిటీ, పీజీ హెడ్మాస్టర్ కారం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు తమ వంతు బాధ్యతగా వారికి సన్మానం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పీడీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి



**- తహసీల్దార్, జానంపేట స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక గ్రామపంచాయతీలలో ప్రతీ రికార్డును సక్రమంగా నిర్వహించాలని పినపాక తాసిల్దార్, జానంపేట స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ సెక్రటరీలకు సూచించారు. శుక్రవారం ఆయన పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. రికార్డుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఖాజా హుస్సేన్, నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరగాలి



**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రాజు**

భద్రాచలం జూలై 26 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో ఏ ఒక్క ఉపాధ్యాయుని కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా జరగాలని జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.మణెమ్మను వారి యొక్క ఆఫీసులో కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బి.రాజు రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు లు మాట్లాడుతూ సీనియారిటీ లిస్ట్ లో డేట్ అఫ్ బర్త్ ప్రకారం లిస్ట్ తయారు చేయడం వలన లోపాలు తలెత్తాయని, స్టేషన్ సీనియారిటీ మరియు సర్వీస్ పాయింట్స్ కలిపి ఒకే డీఎస్సీ ఒకే అపాయింట్మెంట్ కలియున్న టీచర్లకు డీఎస్సీ మెరిట్ ప్రకారం సీనియార్టీ లిస్టు తయారు చేయాలని ప్రాతినిధ్యం చేయగా జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.మణెమ్మ సీనియారిటీ లిస్టును సవరిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ న్యూమరరి పోస్టుల్లో పనిచేసిన ఉపాధ్యాయులు రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమించబడిన దగ్గర నుండి మాత్రమే పాయింట్స్ కేటాయించారని వారికి సూపర్ న్యూమరరీ పోస్టులలో నియమించిన దగ్గర నుండి పాయింట్స్ కేటాయించాలని మారుమూల ప్రాంతాల్లోని జిపిఎస్ లలో పనిచేసిన ఉపాధ్యాయులకు 2018 ట్రాన్స్ఫర్స్ కౌన్సిలింగ్లో ఫోర్త్ కేటగిరి పాయింట్స్ ఇచ్చారు. వారికి ఈ 2024 ట్రాన్స్ఫర్స్ కౌన్సిలింగ్లో ఫోర్త్ కేటగిరి ఆన్లైన్ ఆప్షన్లో ఇవ్వలేదు కాబట్టి కనీసం 2018 వరకు ఆయన పాయింట్స్ కలిసే విధంగా సాఫ్ట్వేర్ లో ఆప్షన్స్ కల్పిస్తే బాగుండేదని ఆ ఆప్షన్ లేకపోవడం వల్ల గతంలో పోర్ట్ కేటగిరిలో పనిచేసిన టీచర్లందరూ తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి భవిష్యత్తులో జరగబోయే ట్రాన్స్ఫర్లకు గాని పదోన్నతులు గాని సాంకేతికమైన లోపాలు లేకుండా చూడాలని జిల్లా గిరిజన సంక్షేమ ఉపాసన పి మణెమ్మ కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. బాలికల పాఠశాలలో పనిచేస్తున్న జెంట్ టీచర్ల పోస్ట్ లోకి మహిళా టీచర్లు రావడం వలన బదిలీ కాపాడిన జెంట్ టీచర్లకు అదనంగా పాయింట్స్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆన్లైన్లో గ్రీవెన్స్ పెట్టుకున్న దరఖాస్తులను మరియు జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు భద్రాచలం ఆఫీసుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్లో అప్లోడ్ చేసి పాయింట్స్ కేటాయించాలని జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.మణెమ్మ కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శి ఏ..రామచంద్, దుమ్ముగూడెం మండల జనరల్ సెక్రెటరీ బి.రవి, మరియు ఉపాధ్యాయులు జి.రవి ,విజయ, శ్రీవాణి, దేవేందర్, లలిత, శివ, కృష్ణ, శ్రీను ,రజిత ,తదితరులు ఉన్నారు.

# శాంతి నిలయంలో పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతి



బోనకల్, జూలై 26 (నిజం న్యూస్) మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ ఆఫీసర్ అమరజీవి పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతిని మండల కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగుల శాంతి నిలయం నందు శనివార%శీ% నిర్వహించారు. శాంతి నిలయంలో ఉన్న అనాధ దివ్యంగులకు పసుపులేటి సమ్మయ్య భార్య పసుపులేటి కరుణ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మనాన్నలు లేని అనాధ దివ్యాంగ చిన్నారుల మధ్య, తన భర్త పసుపులేటి సమ్మయ్య వర్ధంతిని నిర్వహించిన కరుణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి సారిక, ప్రణవి, సమ్మయ్య కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల ఆదరణ లేక తీజ్ ప్రాముఖ్యత ను కోల్పోతున్న బంజారాలు



**- మాజీ ఎంపీ ఆచార్య సీతారాం నాయక్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 26(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా సంగెం మండలం లోని వి ఆర్ ఎన్ తండా, పోచమ్మ తండా తీజ్ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ ఎంపీ ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ ... మానవ జాతిలో గోర్మాటి గా పిలు వబడే సంస్థ బంజారా జాతి ఒకే భాష ,వస్త్ర ధారణ, ఆభరణాలు కలిగి ఉండడం వారి పండుగ ప్రత్యేకత ఇది గోర్ మాటి వర్గాలు లో కనిపించదు. అతి ప్రాముఖ్యత కలిగిన తర్వాత తీజ్ ఆధునిక యుగంలో యువతి యువకులు కు అవగాహన లేక బంజరాల ఏకైక తీజ్ పండుగ కు ప్రమాదం పొంచి ఉంది.దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత బంజారా నాయకులు ,యువతి యువకులు పై రాష్ట్ర ప్రభుత్వం పై ఆధారపడి ఉంది. బంజారా ప్రకృతి పూజారి అనడానికి వరస కలిగిన ఇద్దరు కన్య పిల్లలు కఠినమైన నిష్ఠ తో తొమ్మిది రోజులు సంత బుట్టలో గోదాములు నానపెడుతారు. ప్రతి బుట్టకు ఒక లెక్క ఉంది.తండా లో పెళ్లి కాని ఆడపిల్లల తో పాటు తీజ్ కు వచ్చే సంత బుట్టల సంఖ్యా తో సమానం .బుట్టలు వీటి తో పాటు మెరామ యాడి,సద్గురు సేవలాల్ మహరాజ్ పేర్ల మీద గోదమలను పెంచుతారు.బుట్ట లో గోదామలుఎంత పచ్చగా పెరుగుతే తండా లు పట్టణాలు అంత బాగుంటాయి.అనేది ."తీజ్ పండుగకు మూలం" శివుడు హిమాలయాల లో తప్పసు చేస్తున్నపుడు శివుణ్ణి పార్వతి శివుణ్ణి పరినాయపడలని పరి తపించి ఎన్ని ప్రయత్నాలు చేసిన స్పందించక పోవడంతో ఆమె కూడా తప్పసు కు పుణుకున్నది. అది గమనించిన శివుడు పార్వతిని ఏమి కావాలో కోరికలు కోరుకోమని నన్ను పెళ్లి చేసుకోవాలి కోరింది. బంజారా తీజ్ ఉత్సవాలను ,సంప్రదాయాల ను భావి తరాలకు తెలయ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణ బంజారా సంప్రదాయక వేడుకలను కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత బంజారాల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సి ఐ కాశిరాం, మాజీ జడ్పీటీసీ గుగులోతు వీరమ్మ గోపిసింగ్, ఓయూ గిరిజన రాష్ట్ర నేత డా. బి. సంజీవ్ నాయక్ ,జనగామ రమేష్ ,గుగులోతు అవినాష్ నాయక్, ప్రవీణ్ నాయక్, మంగమ్మ తండా పెద్దమనుసులు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ను కలిసిన గోదావరిఖని సింగరేణి క్వాటర్ల కూల్చివేత బాధితులు




రామగుండం జూలై 26, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా:రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అరాచక పాలన చేస్తున్నాడని ప్లకార్డులు ప్రదర్శించిన బాధితులు.గోదావరిఖని లక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ డెవలప్మెంట్ అంటూ.. సింగరేణి క్వాటర్లు కూల్చివేశారనీ, కేటీఆర్ కు మొరపెట్టుకున్నా బాధితులు. 82 క్వాటర్ల కు కరెంట్, నీళ్ళు కట్ చేసి ఇబ్బందులకు గురి చేసి క్వాటర్లు కూల్చివేసారన్న బాధితులు ఆయనకు మొరపెట్టుకున్నారు.మాకు జరిగిన అన్యాయపై అసెంబ్లీలో చర్చించాలని కేటీఆర్ ను వేడుకున్న బాధితులు.సానుకూలంగా స్పందించిన కేటీఆర్గ తంలో 70 యేండ్లలో ఏ ప్రజా ప్రతినిధులు ఇలాంటి పనులు చేయలేదనీ బాధితుల అవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీటిని పునరుద్దించాలని ఆయనను కోరారు.

## గోదావరిఖని: తెలంగాణ రాష్ట్రానికి నిధులు రాకపోవడంపై నిరసన



రామగుండం జూలై 26, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం పట్ల గోదావరిఖని తిలక్ నగర్ లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో.. నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి రామకృష్ణ, ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. సింగరేణి లాభాలలో డివిడెండ్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నప్పటికీ, నూతన బొగ్గు గనుల కోసం ఇలాంటి బడ్జెట్ కేటాయించకపోవడం విడ్డూరంగా ఉంది, అని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో కుట్టు మిషన్ కేంద్రాలని సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్



రామగుండం జులై 26, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:రామగుండం నియోజకవర్గంలోని,పాలకుర్తి మండల కేంద్రంలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి, మహిళలతో మమేకమై కుట్టు మిషన్ కేంద్రంలో ఇంకా మెరుగైన వసతులు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. రేపు పాలకుర్తి మండలంలో జరగబోయే మెడికల్ క్యాంపు గురించి పరిచయం చేస్తూ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల నుంచి గ్రామ సమస్యల గురించి తెలుసుకొని నోట్ చేసుకొని, ఎం. ఎల్. ఏ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎటువంటి అనుమతులు లేకుండా పశువులను కోస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**- వ్యాధి బారిన పడిన పశువులను కోసి గ్రామ ప్రజలని అనారోగ్యం పాలు చేస్తున్న మటన్ షాప్ వ్యాపారాలు.**

**- తహసిల్దార్, సెక్రెటరీ వారికి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.**

వెంకటాపురం(నూగూరు) జూలై 26 మండలంలో ఎస్సి మర్రిగూడెం గ్రామంలో ఎటువంటి వైద్య పరీక్షలు లేకుండా పశువులను కోస్తూ వాటి కళేబరాలను షాపు ఆవరణలో గ్రామంలో ఇండ్ల దగ్గర పడేయడం వలన వాటి నుంచి వచ్చే దుర్వాసనకు ప్రతి ఇంటిలో ఈగలు, దోమలు,రోగ కారక క్రిములు ఎక్కువై గ్రామప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అదేవిధంగా గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైంది. పలుసార్లు చిన్నపిల్లల్ని పెద్దవాళ్ళని కరిసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీధి కుక్కలు, కాకులు చర్మభాగాల్ని బొక్కలని తీసుకుని వచ్చి నీటి డ్రంబులు, బకెట్లు, ఇంటి పరిసరాలల పడేయడం వలన నీరు కలుషితమై గ్రామ ప్రజలు వాంతులు,విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ప్రభావం వల్ల రోగాలు ఎక్కువై కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు గ్రామ ప్రజలకు వచ్చే ప్రమాదం ఉందని మటన్ షాపు వ్యాపారులకు, మటన్ షాపులు తీసేయమని ఎన్నిసార్లు చెప్పినా మేము ఇక్కడే కోస్తాము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తున్నారు. అంగనవాడి ఆవరణంలో ఉన్న మటన్ షాపు వల్ల ఆ అంగన్వాడిలో బొక్కలు చర్మం నిలువ ఉంచడం వల్ల అక్కడినుండి వచ్చే దుర్వాసన వల్ల పసిపిల్లలు, బాలింతలు, చిన్నపిల్లలు నిత్యం అస్వస్థకు గురవుతున్నారు. కాబట్టి సదరు వ్యక్తులపై మండలం సంబంధిత అధికారులు మా గ్రామంలో మటన్ షాపులను తీయించి ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసే మటన్ షాప్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ, ఉపాధ్యక్షులు కోకిల ఆనంద్, గ్రామ అధ్యక్షుడు గుద్దేటి చంటి, సీనియర్ నాయకులు యాసం మహేష్, కోగిల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూలీలకు వాన కవర్లుల పంపిణీ



**- మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ముల నాయక్**

గూడూరు ప్రతినిధి జులై 26 (నిజం చెబుతాం) గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో నాట్లు వేస్తున్న మహిళ సోదరి మనులకు మరియు రైతన్నలకు వాళ్ల కవర్లు పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు మన మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ సహకారంతో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులకు రైతు కూలీలకు రుణమాఫీ సందేశాన్ని వివరించి వారికి వాన కవర్లు స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామిగూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల యాకయ్య, మండల కార్యదర్శి సూర శీను, సునీల్ వెంకట్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ వాంకుడోత్ శ్రీను తదితులు పాల్గొన్నారు

## గోగుపల్లి లో హెల్త్ క్యాంప్





**- సీసనల్ వ్యాధులను గుర్తించి వైద్యం అందించిన డాక్టర్ సూచరిత.**

ఏటూరునాగారం(గోగుపల్లి)జూలై 26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలం మారుమూల మూల ప్రాంతమైన గోగుపల్లి ఏజెన్సీ గ్రామంలో సీసనల్ వ్యాధుల పట్ల ముందస్తు నివారణ కొరకు రోహీర్ పిహెచ్సి ఆధ్వర్యంలో డాక్టర్ సూచరిత చేత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.డెంగ్యూ, మలేరియా,చీకున్ గున్యా జ్వరాలు ప్రబలుతున్న క్రమంలో జ్వర లక్షణాలున్న వారికి రక్త పరీక్షలు చేసి కావాల్సిన మందులు అందించారు, ఈ క్యాంపు లో మొత్తం52 మంది పాల్గొన్నారు.అనంతరం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటె వ్యాధులు దరి చేరవని చెత్త, దోమల పెరుగుదలకు కాలిగా ఉన్న పాత్రల్లో నీటిని పారబోసి ఫ్రై డే,డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ ధనలక్ష్మీ,స్థానిక ఆశ వర్కర్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలి



**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం.**

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు.**

కురవి,నిజంచెపుతాం,జూలై, 26:ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని రాష్ట్రంలోని ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు గారు మాట్లాడుతూ విద్యారంగానికి 7.3% నిధులను కేటాయింపు సిగ్గుచేయటానికి తెలియజేశారు.విద్యారంగానికి 30% నిధులు కేటాయిస్తే విద్యారంగం అభివృద్ధి అయితదని వారు తెలియజేశారు.,గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాక విద్యార్థులు అనేకంగా ఇబ్బందులు పడుతున్నారని.,8 వేల కోట్లు రూపాయల పెండింగ్ బకాయిలు ఉన్నాయని.ఈ నిధులను ఏ విధంగా ఖర్చుపెడతారని గత బకాయిలకే ఈ నిధులు సరిపోతాయని వారు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆలోచించుకొని విద్యా రంగానికి నిధులు పెంచాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్.ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు.,కన్వీనింగ్ కమిటీ సభ్యులు సూర్యప్రకాష్,గంధసిరి జ్యోతిబసు,బానోత్ సింహాద్రి.జిల్లా నాయకులు గుండ్ల రాకేష్,రాజేష్, కొలిపాక వీరేందర్,మురళి, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ తొర్రూర్ మండల శాఖ నూతన కార్యవర్గం





తొర్రూర్ జులై 26(నిజం న్యూస్) తొర్రూర్ మండల శాఖ అధ్యక్షులు కే బిక్షపతి అధ్యక్షతన తొర్రూరు మండల మహాసభ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అధ్యక్షులు: కొండ నాగమల్లయ్య,ఉపాధ్యక్షులు: ఇ.మల్లయ్య, ఓ.చైతన్య,కోశాధికారి: పి .యాకేందర్,ప్రధాన కార్యదర్శి: ఎండి రఫీ,కార్యదర్శులుగా: జి. వనజ, సిహెచ్ శంకర్,టి. రాయలు,పర్వీన్ బేగం, డి .శైలజ,ఈ కార్యక్రమంలో మండల శాఖ పూర్వ ప్రధాన కార్యదర్శి యాకూబ్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రంజిత్ కుమార్, బంధు యాకయ్య సీనియర్ నాయకులు బందు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్య ,వైద్య రంగాలకు మొండి చేయి



**- ఎం సిపిఐ ( యు ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 26(నిజం న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య , వైద్య రంగాలకు మొండిచేయి చూపిందని ఎం సిపిఐ ( యు ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .ఈ సందర్భంగా నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి సర్కారు ప్రధానమైన విద్య , విద్య రంగాలను పట్టించుకోలేదని , అరకొర నిధులతో సరిపెట్టిందని అన్నారు .రైతు భరోస కు నిధులు కేటాయించకపోవడం శోచనీయం .6 గ్యారంటీలు అమలు , రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని , బడ్జెట్ కు కేటాయింపులకు ఆదాయం ఎక్కడినుండి వస్తుందో స్పష్టత లేదన్నారు .మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కా ర్ బండారం రాష్ట్ర బడ్జెట్ తో , బట్టబయలు అయిందన్నారు .

## పొలం బాట పట్టిన ఎమ్మెల్యే సతీమణి



రామగుండం జులై 26, నిజం న్యూస్.రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ పాలకుర్తి గ్రామంలో పొలం బాట పట్టి, రైతు సోదర సోదరీ మణులతో మమేకమై వారి బాగోగులు తెలుసుకొని, వారితో కలిసి పొలంలో నాట్లు వేశారు. అనంతరం రైతులకి అమలైన రైతు రుణమాఫీ లబ్ధిదారులతో మాట్లాడారు. ఏదైనా సమస్య వలన రుణమాఫీ పొందని అర్హులు ఉన్నట్లయితే వారికి కూడా త్వరలోనే అమలాయ్యేల మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తారని చెప్పి అనంతరం రైతులతో కలిసి భోజనం చేయడం జరిగింది.

## కుక్కల బెడద నివారణకు నగరపాలక కార్యాలయంలో కమిషనర్ సమావేశం



రామగుండం జూలై 26, నిజం న్యూస్.రామగుండం నగరంలో కుక్కల బెడద నివారించడానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ కోరారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో యనిమల్ బర్త్ కంట్రోల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రాబీస్ వాక్సిన్ వేయించాలని కోరారు. ఈ మేరకు నగర పాలక సంస్థ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వీధి కుక్కలకు నగర పాలక సంస్థ ద్వారా వాక్సిన్ వేయించి వాటి సంఖ్య పెరగకుండా స్టెరిలైజేషన్ కూడా చేయించనున్నట్లు తెలిపారు.ఈ మేరకు యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రామ్ లో భాగంగా గతంలో మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని పునరుద్దరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుక్క కాటు నుంచి రక్షణకై చిన్న పిల్లలను ఒంటరిగా బయట వదలకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. అలాగే నగరంలో రోడ్లపై తిరుగుతూ.. ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను గోశాలలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గోదావరి ఖని ప్రదాన చౌరస్తా , తిలక్ నగర్ చౌరస్తాలలో రోడ్లపై తిరుగుతున్న పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. యాజమనులు వారం రోజుల్లోగా తమ పశువులను తోలుకు వెళ్ళడానికి గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత రోడ్లపై ఉన్న పశువులను గోశాలకు తరలించి యజమానులకు జరిమానా విధించడంతో పాటు చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు,డిస్ట్రిక్ట్ వెటర్నరీ అండ్ యానిమాల్ హస్బెండరీ ఆఫీసర్ రామస్వామి,నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం ,సునీల్ , హెల్త్ అసిస్టెంట్ లు కిరణ్, సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ హండ్స్ టు సర్వీస్ ఫౌండేషన్ ప్రతినిధులు అరవింద్ స్వామి , సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అత్యవసర వాహన సేవలను వినియోగించుకోవాలి



**- ములుగు జిల్లా మేనేజర్ జి. చంద్రశేఖర్**

వెంకటాపురం (నూగూరు) జూలై/26 మండలంలోని సామాజిక ఆరోగ్యా కేంద్రంలోని అత్యవసర వాహనంను ములుగు జిల్లా మేనేజర్ జి. చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది. రోడ్డు ప్రమాదాలలో గాయ పడిన క్షతగాత్రులను సరైనా సమయంలో ఆదుకోవడంలో కీలక రవాణా భాగమైన అత్యవసర వాహనము, ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, ఈ వర్షా కాలంలో వ్యాధుల ప్రభలే అవకాసం ఉంది కనుక,జ్వర పీడిత కేసులు, మెడికల్ సంభంధమైన కేసులు, ముఖ్యముగా గర్భిణులకు ఎల్లపుడు అందుబాటులో, ఉంటూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఉచిత సేవలను అనారోగ్యం కలిగిన ప్రజల, ఉపయోగించుకోవాలని తెలియజెప్పారు. అత్యవసర వాహన నిర్వహణలో మందులు, ఆక్సిజన్ , నిల్వలు ఎల్లపుడు తనిఖీ చెయ్యాలి అని , పలు రికార్డులు, పీ సి ఆర్ లు, ఇన్వార్డ్ రికార్డు స్టాక్ ఎక్సపెరీ రికార్డు, పి డి ఆర్ లు, క్షుణ్ణంగా తనిఖీ చేయటం జరిగింది, సిబ్బంది 24 గంటలు అత్యవసర వాహన హాట్ స్పాట్ లలో నిత్యం అందుబాటులో ఉండాలి అని తెలియ చెప్పారు.ఈ తనిఖీలో భాగంగా అత్యవసర వైద్య సేవల టెక్నీషియన్ బద్ది.రాజ్ కుమార్,మరియు అత్యవసర సేవల వాహన పైలట్ యస్ కే.నదీర్ ఉన్నారు హైదరాబాద్ లో గల అత్యవసర సేవల ప్రధాన కార్యాలయం నుంచి వచ్చే ప్రతి ఎమర్జెన్సీ కాల్ ను త్వరితగతిన స్వీకరించి, సకాలంలో సిబ్బంది స్పందించాలని తెలియా చెప్పారు.

## పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం



**- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝూన్స్ని రెడ్డి ..**

తొర్రూర్ జులై 26(నిజం న్యూస్)రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి అన్నారు..శుక్రవారం తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి లబ్బిదారులకు అందచేసారు..పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 51 మంది బాధితులకు మంజురైన 11 లక్షల 81 వేల ఐదు వందల రూపాయలు (11,81,500) రూ. చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గారు లబ్బిదారులకు అందచేసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్ని రెడ్డి అన్నారు..ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గారు ???????..సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన రాష్ట్ర బడ్జెట్



తొర్రూర్ జులై 26 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన ప్రథమ వార్షిక బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన చందంగా ఉన్నదని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. నేడు తొర్రూర్ లో రాయల చంద్రశేఖర్ సంతాప సభ పోస్టర్లు నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా రంగాల వారి కేటాయింపులు చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హైదరాబాదు నగర అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని మూసి నది ప్రక్షాళన కంటే విద్య, వైద్యం రంగాల ప్రక్షాళన అవసరమని అందుకు బడ్జెట్లు కేటాయింపులు సరిగా లేవని అన్నారు. ఇటీవలి కేంద్ర బడ్జెట్ ఉత్తరాది రాష్ట్రాలకు వరాలు కురిపించినట్టు రాష్ట్ర బడ్జెట్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మూసి నదులపై మాత్రమే నిధుల కేటాయింపు సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ను గెలిపిస్తే నేటి బడ్జెట్ ఆ ప్రజలకు తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించిందని రవి అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు,పరిశ్రమల స్థాపన ఉద్యోగ కల్పన విద్యారంగాన్ని అభివృద్ధి చేయటం లాంటి దీర్ఘ కాలిక లక్ష్యాలు ఈ బడ్జెట్ లో కనిపించడం లేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్పై తీవ్రంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సైతం తీర్మానాన్ని చేసి తమ నిరసనను తెలియజేసిన అదే ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు వాస్తవిక అవసరాలకు తగ్గట్టుగా లేవని గుర్తించకపోవడం దురదృష్టకరం అన్నారు. 6 గ్యారంటీల చుట్టూ రాష్ట్ర వార్షిక బడ్జెట్ తిరిగిందని శాశ్వత ప్రాతిపాదికన ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచే దిశగా ఈ బడ్జెట్ లో లేకపోవడం ప్రజా ద్రోహమేనని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా నిధుల కేటాయింపు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లుమండల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య లు మాట్లాడుతూ జూలై 16న అకాల మరణం చెందిన పార్టీ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభను జూలై 28న ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దానిని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య యాకయ్య వెంకన్న రాములు రవి సంతోష మధు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడినుండి ప్రజల ప్రాణాలను కాపాడండి



**- సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ డిమాండ్.**

మహబూబా బాద్ జిల్లా ప్రతి నిధి, జూలై 26, ( నిజం న్యూస్)సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కుక్కలు, కోతులు,దోమలను నివారించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ, పట్టణంలో కుక్కలు కోతుల వల్ల ప్రజలకు ప్రాణహాని తీవ్రంగా ఉందని అన్నారు.ఇప్పటికే అనేక ప్రాంతాలలో కుక్కల బారిన పడి పిల్లలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కోతుల ఇండ్లలో వచ్చి వస్తువులను పడుచేస్తూ ప్రజాలపైన దాడి చేస్తున్నాయని దాడిలో అనేక మంది గాయపడ్డారని అన్నారు.అలాగే పట్టణంలో దోమల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు కుక్కలు కోతులు దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిచో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి. రావుల రాజు.హేమ నాయక్.పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నగన్న.బానోతు వెంకన్న.తోట శ్రీనివాస్. ఎర్ర శ్రీనివాస్ బూర్గుల లక్ష్మణ్. గడిపల్లి శ్యామ్.పార్టీనాయకులు పాల్గొన్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

**- సీజనల్ వ్యాధులు, అంతర్గత రోడ్ల నిర్మాణము, స్త్రీ శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 26,( నిజం న్యూస్)అధికారులు అంకితభావంతో పనిచేయాలనీ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రం రైతు వేదికలో కొత్తగూడెం,గంగారం మండలాలకు సంబంధించి, సీజనల్ వ్యాధులు అంతర్గత అభివృద్ధి పనులు, స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో టీబి, న్యూట్రిషన్ ఎన్ సి డి, ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలని, సబ్ సెంటర్స్ ,అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా, స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలనీ, జిల్లాస్థాయిలో యాక్షన్ ప్లాన్ ప్రకారంవిధులునిర్వహించాలని,ప్రతి (15) రోజులకు ఒకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు పెండింగ్ పనులు ఉంటే వెంట వెంటనే పూర్తి చేయాలని ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వసతి గృహాలు సీజనల్ వ్యాధుల అరికట్టడం, సానిటైజేషన్, వాటర్ ట్యాంక్స్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాలలో క్లినింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలని



ఆయన అధికారులను ఆదేశించారు, మండలాల పరిధిలో శ్యామ్, మామ్, కేసులను నార్మల్ స్థాయికి తీసుకురావడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, (260) మంది బాలికలు చదువుకుంటున్న ఈ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, స్వయంగా హాస్టల్లోని కిచెన్, టాయిలెట్స్, వంటగది, మెడికల్ రూమ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లను తనిఖీ చేసి హాస్టల్లో పరిశుభ్రత పాటించాలని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని టీచర్లను ఆదేశించారు, ప్రాథమిక ఆరోగ్య ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీ, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ,ఎం సి డి కౌంటర్, ఐపీ రూమ్, డెలివరీ రూమ్ ఆపరేషన్ థియేటర్,లను తనిఖీ చేశారు, నార్మల్ డెలివరీ అయిన కొత్తగూడ మండలం పోలరం గ్రామానికి చెందిన మహేశ్వరి, తో మాట్లాడుతూ, అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు,సబ్ సెంటర్ పరిధిలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సక్రమంగా నిధులు నిర్వహిస్తే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని అందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు,ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో శ్రద్ధగా పనిచేయాలని , నిర్లక్ష్యం వహిస్తేచర్యలుతీసుకుంటామన్నారు, కొత్తగూడ, గంగారం మండలాలకు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ఒకటే ఉందని మరొకటి మంజూరు చేయవలసిందిగా స్థానికులు కలెక్టర్ ను కోరారు,ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సాల్ టోప్పో, జిల్లా పరిషత్ సీఈవో నర్మదా, వైద్యాధికారిణి డాక్టర్ కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఐనా రైతులకు ఋణాలు రెన్యువల్ చేసి కొత్త ఋణాలు మంజూరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు)జూలై 26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో డి సి సి, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్, పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై సమీక్షా చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడాలని ఆన్నారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాధిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతు రుణమాఫీ అమలులో



వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు.రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సిన బాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులదేనని అన్నారు.పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై దృష్టి కేంద్రీకరించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అర్హులైన వారికి ఋణములు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమవేశం లో ఎల్డిఎం టి. రాజ్‌కుమార్, ఎల్ డి ఓ ఆర్ బి ఐ ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్, షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర, జిఎం డిఐసి కే. రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షుణ్ణంగా అడవులను జేల్లడ పడుతూ ఏజెన్సీ గుత్తి కోయ గూడాలపై నిఘ

**- ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు.**

**- మావోయిస్టులే లక్ష్యంగా భద్రత బలగాలు దృష్టి.**

ఏటూరునాగారం జూలై 26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మారుమూల ఏజెన్సీ అటవీ గ్రామీణ ప్రాంతాలు ఏటూరు నాగారం. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ యంత్రాంగం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు, ఏఎస్పీ ఏటూర్ నాగారం శివమ్ ఉపాధ్యాయ సూచనలతో ఏటుర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, తాజుద్దీన్ ల ఆధ్వర్యంలో ముందస్తుగా అప్రమత్తమైనపోలీసులు.ఏజెన్సీ సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు డేగ కన్ను తొ అడవులను జేల్లెడ పడుతూ,సిఆర్పిఎఫ్ గ్రేహౌండ్స్ బలగాలతొ దండకారణ్యంలో పోలీస్ బలగాల మోహరించి, మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీఅడవులను అష్టదిగ్బంధనం చేసిన పోలీసులు. నక్సలైట్లను ప్రతిఘటించేందుకు వీలుగా మావోయిస్టుల వారోత్సలపై నిఘాను ఏర్పాటు చేశారు.సరిహద్దు ప్రాంతాలలోని ఆయా గ్రామాలలో ఉన్న లాడ్జిలలో ముమ్మరంగాతనిఖీలు చేపడుతున్నారు.రాజకీయ పార్టీల నేతలను ఆగస్టు 3 వరకు బయటకు వెళ్ళద్దంటూ హెచ్చరిస్తున్నారు. ఆర్టీసీ వారు కూడా రాత్రి వేళల్లో తిరిగే బస్సులను రద్దు చేయనున్నారు.మావోయిస్టుల వారోత్సవాలనుఅడ్డుకునేందుకు



పోలీసులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు.దీంతో ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో సోదాలునిర్వహిస్తున్నారు.మావోయిస్టులకు సహకరిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేశారు.అనుమానితులని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు.మావోయిస్టు లే లక్ష్యంగా భద్రత బలగాలు దృష్టి సారించాయి. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలు గుతి కోయ గుడాలలో



మావోయిస్టుల వాల్ పోస్టర్లు కరపత్రాలను అంటించారు. వాల్ పోస్టర్ లో ఉన్న వ్యక్తుల సమాచారం అందించాలని సమాచారం అందించిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందని. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ

**- సబ్బండ వర్గాల పద్దుని ప్రవేశ పెట్టారు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు**

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూలై 26(నిజం న్యూస్ )చెన్నారావు పేట మండలం :ఎస్సీ ఎస్టీ ల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సబ్బండ వర్గాలు అభి వృద్ధి చెందే పద్దుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు..ఎస్సి ల సంక్షేమానికి 33124 కోట్ల రూపాయలు ఎస్టీలకు 17056కోట్ల రూపాయలను ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమార్క అసెంబ్లీలో విడుదల చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు స్వాగతీస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క నర్సంపేట శాసనసభ్యులు గార్లకి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు అలాగే బీసీల సంక్షేమానికి 9200 కోట్లు మైనార్టీ సంక్షేమానికి 3 వేల కోట్లు విడుదల చేశారని ముఖ్యంగా వ్యవసాయ రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేశారని ఈ సందర్భంగా గోపాల్ నాయక్ అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి అరకోర నిదులు విడుదల చేస్తూ అన్యాయం చేసిందని ఎస్సీలకు దళిత బంధు ఇస్తానని మాయమాటలు చెప్పి మూడోసారి అధికారం చేపట్టాలని కలలు కన్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఎస్టీలు ఎస్టీలు బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. రైతన్నలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు సహచర మంత్రి వర్గం



ఆలోచన చేసి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయడానికి కృషి చేస్తూ గత వారంలో లక్ష రూపాయల లోపు ఉన్న రైతన్నలకు రుణమాఫీ చేస్తూ చారిత్రత్మకమైన నిర్ణయాన్ని ప్రకటించి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు

## రెడ్డి జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముద్దం విక్రం రెడ్డి

తొర్రూరు జూలై 26(నిజం న్యూస్) మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. విక్రం రెడ్డి తొర్రూరు రెడ్డి సంఘం అధ్యక్షులు, రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా రెడ్డి సంక్షేమం కోసం పాటుపడ్డాడని రాష్ట్ర నాయకత్వం గ్రహించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం పాటుపడతానని, రెడ్డి కులస్తులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మండలంలోని పలు గ్రామాలలో మెడికల్ క్యాంప్



బయ్యారం:జులై.26.(నిజం చెపుతాం )సీజనల్ వ్యాధులు ప్రభాలుతున్న తరుణంలోబయ్యారం మండలంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గందంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లు మండలంలోని పలు గ్రామాలలో గురువారం హెల్త్ క్యాంప్ లను నిర్వహించారు.నారాయణపురం గ్రమపంచాయితి పరిధిలోని నారాయణపురం,రామచంద్రాపురం గ్రామాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రెండు గ్రామాలకు మొత్తంగా 80మందికి వైద్యపరీక్షలు నిర్వహించి,26 మంది జ్వర భాడితుల రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఏం ఎల్ హెచ్ పి లు పవన్ కుమార్,కావేరి లు, ఏ ఎన్ ఎం లు ఉపేంద్ర బాయి,బుజ్జి లు,స్థానిక హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.రామచంద్రాపురం గ్రామపంచాయితీ పరిధిలోని పెంకు తండా లో వైద్య శిభిరం నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు లో ఏం ఎల్ హెచ్ పి అర్జిత్,ఏ ఎన్ ఎం లు భాగ్యలక్ష్మి,సుజాత,సూపర్వైజర్ భారతి,స్థానిక హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి తక్కువ నిధులు



**- బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి**
**- ఎన్నికల్లో గ్యారెంటీల గారడితో విద్యార్థులను బురడీ కొట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- కనీసం ఇస్తానన్న 15% నిధులు ఇవ్వకుండా 7.3% శాతం కేటాయించడం శోచనీయం**
**- బడ్జెట్ను సవరించి విద్యారంగానికి కనీసం 30% నిధులను కేటాయించాలి**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

బయ్యారం :జులై.26.(నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనూ రాష్ట్ర బడ్జెట్ విద్యార్థులను మోసగించిందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ... 25 తారీఖున గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 7.31% తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో 2024 - 2025 వార్షిక బడ్జెట్ను 2,91,159 కోట్లతో ప్రవేశ పెట్టింది. దీనిలో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు అంటే 7.3% శాతం మాత్రమే కేటాయించారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా విద్యా రంగానికి బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యారంగానికి బడ్జెట్లో 15% శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు ఇంత తక్కువ నిధులు మాత్రమే కేటాయించడం శోచనీయమని అన్నారు. వీరు కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోవు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక వేంటిలేషన్ పై ఉన్నాయి. ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేయాల్సింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించి విద్యారంగానికి కనీసం 30% శాతం నిధులు కేటాయించాలని నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సిద్దు, ప్రకాష్, దినేష్, మహేందర్, అఖిల్, ప్రమోదర్, రాజేష్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో నిత్యం మరుగుదొడ్ల క్లీనింగ్



**- టీచర్ల పై చర్యలు తీసుకోవాలంటున్నా తల్లి దండ్రులు.**

బయ్యారం:జులై.26.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పిఎస్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్ల క్లీనింగ్ ను దబ్బ రవి అనే విద్యార్థితో చేస్తున్నట్టు శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రతి రోజు ఒకే విద్యార్థితో మరుగు దొడ్ల క్లీన్ చేసే పనులు చేయడం తల్లిదండ్రుల దృష్టి కి రావడంతో వారు పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రా హవేషాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోధన చేయకుండా ఒకే పాఠ్యాంశం వారం పది రోజులు బోదించడంపై పేరెంట్స్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాలలో పర్యవేక్షణ కరువైందని ఆవేధన వ్యక్తం చేశారు.బయ్యారం మండలంలో ఎమ్ఇఓ పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయుల విధులు నామ మాత్రంగా కొనసాగుతున్నట్లు మండలంలో ఆరోపణలు ఉన్నాయి.దీనిపై మండల ఎంఈఓ పూల్ చంద్ వివరణ కోరగా విద్యార్థులతో మరుగుదొడ్ల శుభ్రంపై సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకునేందుకు డిఈఓ రామారావు కి పిర్యాదును తెలియజేస్తామని తెలిపారు.

# గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసుల దాడులు

**- పలువురిపై కేసులు**

బయ్యారం:జులై.26(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నర్సా తండా, ఉప్పలపాడు,జగ్గుతండా గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.,20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొనీ గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని,అదే విధంగా గుడుంబా కాసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని నాటు సారా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు,పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో గుడుంబా నివారణపై ప్రజలకు



అవగాహన కల్పించారు.

# నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ మరియు కమీషనర్ మరియు ఏ ఈ లు మా కాలనీ సమస్యలు పరిష్కరించండి





**- నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ మరియు కమీషనర్ మరియు ఏ ఈ లు మా కాలనీ సమస్యలు పరిష్కరించండివార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 26 (నిజం న్యూస్ )వర్షాకాలం రీత్యా 1వ వార్డులోనీ మట్టి రోడ్లు,బురద మయమై అడుగుపెడితే తీయరాని విధంగా తయారైంది అని నర్సంపేట ఒకటవ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల నిధులు మున్సిపల్ బడ్జెట్ లో పెట్టడం జరుగుతుంది.. వార్డులలో అభివృద్ధి మాత్రం శూన్యం. అట్టి నిధులు ఎటువైపు మల్లుతున్నాయో తెలియడం లేదు. మున్సిపాలిటీ అధికారులు %ఛ% చైర్ పర్సన్ తీరుపట్ల అర్థం కాని పరిస్థితుల్లో కౌన్సిలర్లు అందరం ఉన్నాము. మొన్ననే జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి టెంపుల్ ముందు భక్తులకు మరియు బాటసారిలకు ఇబ్బందికరంగా ఉన్నది అని తెలియజేసిన పట్టింపులేని అధికారులు. అని వారు అంటున్నారు. అడిషనల్ కలెక్టర్ గారికి కమిషనర్ , చైర్ పర్సన్ , మున్సిపల్ అధికారులకు తెలియజేయడం జరిగినది అని 1వ వార్డులోనీ రోడ్లన్నీ బురద మాయమై ప్రజలు కౌన్సిలర్ పైన తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు అని దయచేసి అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయగలరని విన్నాపిస్తున్నాను అని వారు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్**

నిర్మల్ బ్యూరో జూలై 26 ( నిజం చెబుతాం ప్రతినిధి) అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమం, వైద్యారోగ్యశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని ఆదేశించారు. రక్తహీనత నియంత్రణకు ప్రతి చిన్నారికి, గర్భిణికి బాలామృతం, పోషకహారం అందించాలని సూచించారు. ప్రతీ చిన్నారిని అంగన్వాడీల్లో చేర్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తప్పనిసరిగా డైట్ చార్టులను ఉంచడంతోపాటు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా పెయింటింగ్స్, బొమ్మలు, ఇతర ఆట వస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. సూపర్వైజర్ లు నిరంతరం అంగన్వాడీలను తనిఖీ చేస్తూ, చిన్నారుల హాజరు, మెనూ వివరాలను, సంబంధిత రిపోర్టులను పంపించాలన్నారు. ప్రతి కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. అలాగే




వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి నివేదికలను అందజేయాలనీ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి నాగమణి, డీఎంహెచ్వో డా.ధన్ రాజ్, సిడిపివో లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం లో 2000(రెండు వేల) మందికి పైగా కంటి పరీక్షలు

**- 35 మందికి పైగా పేషంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి**

కల్వకుర్తి వెల్దండ జులై 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలోని ఏ. వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో గత కొన్ని రోజులుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం కార్యక్రమం కొనసాగుతుంది. జులై 26 తో ముగియనున్న కంటి వైద్య పరీక్షలు.ప్రారంభమైన కంటి శుక్లాల ఆపరేషన్లు ఇప్పటివరకు 35 మందికి పైగా పేషంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి ఇంకా నాలుగు రోజుల పాటు(110 మందికి పైగా పేషెంట్లకు) కొనసాగనున్నఆపరేషన్ల ప్రక్రియ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలో ఇప్పటివరకు 2000(రెండు వేల) మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా దాదాపు నూట నలభై మందికి(140) పైగా కంటి శుక్లాల పేషెంట్లను గుర్తించడం జరిగింది,వీరిలో ఇప్పటివరకు 35 మంది పేషంట్ల విజయవంతంగా




ఆపరేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది.వీరితో పాటు 1300(పదమూడు వందల)మందికి పైగా పేషెంట్లకు కంటి అద్దాల పంపిణీ .ఈరోజుతో(జూలై26) ముగియనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు.

# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ఇబ్రహీంపట్నం జూలై 26 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన కామిని రాణి గ్రామానికి మంచి సేవలను అందించి ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సాల్వాతో ఘనంగా సన్మానించరు ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ తాజా మాజీ ఎంపీటీసీ దేశెట్టి శాంతి జీవన్ పంచాయితీ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు మరియు బైన నడ్పి మల్లయ్య జాన శంకర్ ఎల్క అశోక్ మహేష్ వేణు నరేష్ శ్రీధర్ గంగన్న తదితరుల పాల్గొన్నారు అలాగే నూతనంగా వచ్చిన డబ్బా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రవళిని కంగ్రాట్స్ చెప్పి సత్కారం చేశారు



# పి హెచ్ డీ పట్టా పొందిన బయ్యారం నివాసి

**- ఉమ్మగాని ప్రమోద్ కుమార్.**



బయ్యారం:జులై.26.(నిజం చెపుతాం)వృక్ష శాస్త్రములో ఫిటోకెమికల్ అనాలసిస్, ఫార్మకోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ పై చేసిన రీసెర్చ్ కు గాను బి.యు యూనివర్సిటీ నుండి బయ్యారం మండల కేంద్రానికి చెందిన డా,,ఉమ్మగాని ప్రమోద్ కుమార్ పి హెచ్ డి తీసుకోవడం జరిగింది.ఉమ్మగాని ప్రమాద్ కుమార్ బయ్యారం గ్రామానికి చెందిన విద్యార్థి.విద్యార్థి దశ నుండే కష్టపడి చదువుకొని ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ పి హెచ్ డి పట్ట పొందడంపై నారాయణ సెంట్రల్ ఆఫీసు ఓక్యాబి టీం,కుటుంబసభ్యులు,స్నేహితులు అభినందించి,ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కార్గిల్ విజయ్ దివస్ - అమర జవాన్లకు నివాళి

చందుర్తి జులై 26(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 25వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని స్వామి వివేకానంద సేవాసమితి మరియు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను స్మరించుకొని అమరులైన సైనికులకు నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సాయుధ దళాల అజేయమైన ఆత్మ,



పరాక్రమాన్ని గౌరవించటానికి భారతదేశ చరిత్రలో లిఖించబడిన రోజు కార్గిల్ యుద్ధంలో విజయం భారత సైన్యం ధైర్యసాహసాలకు, తిరుగులేని జాతీయ కర్తవ్యానికి నిదర్శనం. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై భారత సైన్యం సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ను జరుపుకుంటుంది. ఈ రోజున భారతజాతి గౌరవం కోసం పోరాడిన వీరులను స్మరించుకుంటూ అమరులైన 527 మంది సైనికులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాటి సుధాకర్, లోకోజి సతీష్ , గొల్లపల్లి సాయి కృష్ణ, జాల గంగాధర్, కొట్టే రాజు,ఎలమల లక్ష్మణ్, కొట్టే రాహుల్, ఉప్పుల మణికంఠ లక్క వెంకటేష్, లక్క సాయి, కొట్టే వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ, సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి**

కల్వకుర్తి జులై 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని కొట్ర చౌరస్తా వద్ద జులై 28 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ.శే. మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు రానున్నారు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొట్ర చౌరస్తా వద్ద విగ్రహావిష్కరణ పనుల్లో



పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల జులై 28 న (ఆదివారం) రోజు సాయంత్రం 3.గంటలకు కొట్రా చౌరస్తా కు మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహా విష్కరణకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ నేపధ్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, హాజరుకానున్నారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని ఏర్పాట్లు పూర్తిగా నిర్వహించాలని అధికారులను పార్టీ నాయకులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో 15000 మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభ ప్రాంగణాన్ని పన్నులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కావున ప్రజలు, పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దాండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,జే.సీ సీతారాం , ఆ.ర్డి.ఓ శ్రీనివాస్, కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం , మండల ముఖ్య నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26,నిజం న్యూస్ )రామాంతపూర్ డివిజన్ భరత్ నగర కు చెందిన స్వరూప కుమారుడు సందీప్ బ్రెయిన్ స్ట్రోక్ ఆపరేషన్ అయింది ,విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సందీప్ ను పరామర్శించి అరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ,తదనంతరం సిఎం సహాయనిధి చేపిస్తామని ఆలాగే మెడికల్ కి సంబంధించిన ఖర్చులను తామే భరిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు ,రాజు యాదవ్ ,తదితరులు పాల్గోన్నారు,

## కొత్త చట్టాలపై జర్నలిస్టులు కూడా అవగాహన కలిగి ఉండాలి

**ఎస్ఐ రాణా ప్రతాప్**



జూలై 26(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాణా ప్రతాప్ జర్నలిస్టులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఎస్ఐ రాణా ప్రతాప్ మాట్లాడుతూ జూలూరుపాడు మండల ప్రజలు చాలా మంచివారని నేను గూడూరు నుండి ఇక్కడకు బదిలీపై వచ్చానని నేను మండల పరిధిలో నేరాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మాపై ఉందని అందుకు మీరు కూడా సహకరించాలనిమారిన కొత్త చట్టాల ప్రకారం పోలీసు స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ ప్రాంతంలోని పోలీసు స్టేషన్లోనైనా ఫిర్యాదు చెయ్యవచ్చు ఇక పై కేసుకు సంబంధించి తమ పరిధి కాదంటూ పోలీసులు బాధితుల ఫిర్యాదును తిరస్కరించడానికి జీరోఎఫ్.ఐ.ఆర్లో అవకాశముండదు జీరో ఎఫ్.ఐ.ఆర్ తో బాధితులు ఏ పోలీసు స్టేషన్లోనైనా ఫిర్యాదు చేస్తే దానిని స్వీకరించి, విచారణ జరిపి,సంఘటనా స్థలం పరిధిలో ఉన్న స్టేషన్కు ఫిర్యాదును పోలీసులు బదిలీ చేయాల్సి ఉంటుంది ఏ పోలీసు అధికారైనా తమ పరిధి కాదని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి నిరాకరించరాదుపోలీసులకు ఏదైనా ఫిర్యాదు ఇస్తే దాన్ని నమోదు చేసుకుంటారు దాన్ని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్.ఐ.ఆర్) అంటారు ఇది నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ స్టేషన్లో మాత్రమే ఇవ్వాలి కానీ జీరోఎఫ్.ఐ.ఆర్ అంటే నేరం ఎక్కడ జరిగిందన్నదాంతో సంబంధం లేకుండా,దగ్గర్లో లేదా అందుబాటులో లేదా తెలిసిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు తరువాత ఆ స్టేషన్ వారే ఆ కేసును సంబంధిత పోలీస్ స్టేషన్కి బదిలీ చేస్తారుకాగ్నిజబుల్ కేసులు ఏ కేసులో అయితే కోర్టు అనుమతి లేకపోయినా పోలీసు వారు నేరుగా అరెస్టు చేయవచ్చో దాన్ని కాగ్నిజబుల్ కేసులు అంటారు తమ దృష్టికి వచ్చిన వెంటనే ఫిర్యాదుదారు ఎవరు అనే దాంతో సంబంధం లేకుండా కేసు నమోదు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందిబాధితులు,కుటుంబ సభ్యులు,సాక్షులు,నేరస్తులు, పోలీసులు,జడ్జీల ఆదేశాలు, లేదా నేరం గురించి తెలిసిన ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు దాని ప్రకారం కేసు నమోదు చేయాల్సిందే ఒక్క మాటలో చెప్పాలంటే నేరం జరిగిన ప్రాంత పరిధితో సంబంధం లేకుండాఏ స్టేషన్లో అయినా కేసు పెట్టగలగడమే జీరోఎఫ్.ఐ.ఆర్.ఇది అందరికీ వర్తిస్తుంది అన్నారుజీరో ఎఫ్.ఐ.ఆర్ తో పాటూ జిల్లాలో మహిళలు, చిన్నారులు ఆపదలో ఉన్నప్పుడు డయల్100 టోల్ఫ్రీ నెంబర్ కుకానీ,మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు గాని ఫోన్ చేయాలని సూచించారు.

## సమాజ్ వాది పార్టీ మండల అధ్యక్షునిగా కాకి అజయ్ నియామకం



మహేశ్వరం, జూలై 26 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండలం సమాజ్ వాది పార్టీ అధ్యక్షునిగా కాకి అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటికల శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కాకి అజయ్ మాట్లాడుతూ.. సమాజ్ వాది పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలతో కలిసి పని చేస్తానని ఆయన తెలిపారు. పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని ఆయన కోరారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా పులిగిల్ల బ్రహ్మేశ్వర్ చారి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శివ సాయి కిరణ్, కోశాధికారిగా ఏర్పుల కుమార్, కార్యదర్శిగా మాడుగుల యాదయ్య ను నియమించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో యాతం వేణుగోపాల్ యాదవ్



మాడ్గుల జులై 27 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యాతం వేణుగోపాల్ యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ యువకులు నన్ను ఆదరించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకుంటే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని,పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాయని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ నీ కూడా పాటించుకోండి?



శేరిలింగంపల్లి, 26 జులై ( నిజాం చెపుతాం ):- శేరిలింగంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్లో సరైన సదుపాయలు ఉన్నపటికీ వర్షం వాళ్ళ బూరుదా ఎరుపాడుతుంది హాస్పిటల్ కి వచ్చేయ్ పేషెంట్లకు చాలా ఇబంది గా ఉంది అని హక్కడ ఉన్న వారు చెబుతున్నారు దీనికి ప్రభుత్వం ఏదో ఒక చెర్యయా తీసుకోవాలి అని మేము ప్రభుత్వం నీ కోరుకుంటున్నాము ఎక్కువగా గర్భవతి స్త్రీలు పేదవాళ్లు ఇక్కడ దెగరనే ఉన్న హాస్పిటల్ కి రావడం జరుగుతుంది.

## సుప్రీం స్పోర్ట్స్ ఆడిటోరియం అధినేత పుట్టినరోజు వేడుకలు



శేరిలింగంపల్లి, 26 జులై ( నిజాం చెపుతాం ):- పుట్టినరోజు జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సుదర్శన్ నగర్ సుప్రీం స్పోర్ట్స్ ఆడిటోరియం అధినేత అన్న మన్నె సతీష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆడిటోరియం సభ్యులు మరియు నా తోటి సహోదరులు తమ్ముళ్ళతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కర్నర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం





చేవెళ్ల, జూలై 26 (నిజం న్యూస్) :ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ కళాశాల విద్యార్థులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన ర్యాలీ చేపట్టి బస్టాండ్ కూడలిలోని జాతీయ రహదారిపై ఆందోళన చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించారు. వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులకు కూడా వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జాతీయ రహదారిపై బైఠాయించడంతో అరగంట కంటే ఎక్కువ సేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 7 వేల కోట్ల స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖకు మంత్రిని నియమించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ లు విద్యార్థుల భిక్ష కాదని అది హక్కు అని అన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ను ప్రభుత్వం విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడి బకాయిలను వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సెక్రటేరియట్, సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, నగర కార్యదర్శి మహిపాల్, ఏబీవీపీ నాయకులు ప్రదీప్, శివ, హరికృష్ణ, కిషోర్, నితీష్, ప్రేమ్, రాఘవేందర్, అశ్విని, పూజిత, మండల కేంద్రంలోని పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి.**



మహేశ్వరం, జూలై 26 నిజం, న్యూస్ ప్రతినిధి:వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు, వనమహోత్సవం పై ఎంపీడీవో శైలజ రెడ్డి తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అంటూ వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. మురికి నీరు నిలవకుండా చెట్లు చెదారం లేకుండా పరిసరాలు ఉంచుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలలో మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆమె కోరారు. గ్రామాలలో అంటూ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం అకాన్ పల్లి గ్రామంలో రోడ్డుకిరువైపులా మొక్కలను నాటారు. డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ పరిమళ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా జరుపుకున్న కార్గిల్ విజయ్ దివస్

**- అమర జవాన్లకు నివాళులర్పించిన :లింగాయత్ లింగ బలిజ సంఘం**




సంగారెడ్డి జూలై 26 (నిజం చెపుతాం)కార్గిల్ విజయ దినోత్సవం 25వ సంవత్సరం విజయోత్సవాలను జూలై 26న దేశ వ్యాప్తంగా జరుపబడుతుంది. 1999, జూలై 26 న భారత దేశ సైన్యం పాకిస్తాన్ సైన్యం పై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు.కార్గిల్ విజయ దివోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధం లో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు ప్రాఘాడ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాలకు భారత దేశం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాజేశ్వర్ స్వామి తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ భారత దేశ రక్షణ కొరకు అహర్నిశలు పోరాడుతున్న జవాన్లకు అండగా ఉండడం భారతీయులుగా మన భాద్యత. లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివస్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు అశోక్ రాజ్ పాటిల్, సంగిశేటీ, కోశాధికారి గోవురాజు, ఉపాకోశాధి శివ, గౌలిశ్వర్ సంగమేశ్వర్,(రిటైర్ పారా మిలిటరీ) విశ్వశ్వర్, (రిటైర్ ఆర్మీ) సందీప్,సూర్యకాంత్, జరనప్ప యువనాయకులు పాల్గొన్నారు.

## ముక్కున వేలేసుకునేలా పరిసరాలను తీర్చిదిద్దుదాం...జడ్సీ ఉపేందర్‌రెడ్డి



శేరిలింగంపల్లి, 26 జులై ( నిజాం చెపుతాం ):- ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు.ఈసందర్భంగా గచ్చిబౌలిలోని ప్రధాన రహదారిపై మూడు కిలో మీటర్ల మేర నడకతో పరిశుభ్రత చర్యలను పరిశీలించారు. అనంతరం శిల్పా లే అవుట్ ఫ్లై ఓవర్‌పై పారిశుద్ధ్య పనులతో పాటు గచ్చిబౌలి, బయో డైవర్సిటీ కూడళ్లను జడ్సీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని,క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని,ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు.డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని,లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఆయన వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి,వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఉన్నారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని రహదారులపై ఎక్కడా వర్షపు వరద నీరు నిల్వ ఉండకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు.ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఇంజినీరింగ్,బయో డైవర్సిటీ అధికారులతో శుక్రవారం మధ్యాహ్నం జోనల్ కార్యాలయంలో జడ్సీ సమీక్ష సమావేశం నిర్వహించారు.రహదారులపై నీరుఉ నిలిచే ప్రాంతాలతో పాటు ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉండేలా రహదారులపై ఏర్పడ్డ గుంతలు, పాదచారుల ఫుట్ పాత్‌లు,సెంట్రల్ మీడియంపై పచ్చదనం అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ రహదారులపై పాత్ హోల్స్?ను ఎప్పటికపుడు పూడ్చి వేయాలని,వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి వాటికి పూర్తిగా సదరు అధికారులే బాధ్యులన్నారు. ప్రధాన రహదారులతో పాటు సెంట్రల్ మీడియంలో పచ్చదనం,కూడళ్లలో చెట్ల పరిరక్షణను పకడ్బందీగా చేపట్టాలని, పచ్చదనం మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని జడ్సీ ఉపేందర్‌రెడ్డి తెలిపారు.పలు ప్రాంతాలలో ఫుట్ పాత్‌లు కొంత మేర దెబ్బతిన్నాయని, ఫలితంగా నడకకు అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు.స్వచ్ఛ పరిసరాలు ఆహ్లాదకరమైన పచ్చదనం కోసం రాజీలేకుండా కృషి చేయాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.చెరువుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఎటువంటి వ్యర్థాలు వేయకుండా కట్టడి చేయాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్,ఈఈలు,డీఈలు,బయో డైవర్సిటీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ లో గ్రేటరకు పుష్కలంగా నిధులు



శేరిలింగంపల్లి, 26 జులై ( నిజాం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024 లో జీహెచ్ఎంసి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధులు కేటాయించిన సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి కి ,గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్ మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిదేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ప్రభుత్వం నిజంచేసిందని,ప్రజలకు అభివృద్ధిని మరింత చేరువ చేసేందుకు,సిటీ అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు బడ్జెట్లో. రు.10వేల కోట్లు.మౌళికవసతులకు రు.3,065 కోట్లు.హెచ్ఎండిఏకు రు.500కోట్లు.మెట్రో విస్తరణకు రు.600కోట్లా భారీ నిధులు కేటాయించిందని అన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ డేల్ స్కూల్ 'సీబీఎస్ఈ' దందా

**- అనుమతులు లేకుండా కరికులమ్ పేరుతో మోసం**

**- సీబీఎస్ఈ పుస్తకాలంటూ సొంతంగా స్కూల్ పేరుతో ముద్రణ చేసిన పుస్తకాలను పాఠశాలలోనే విక్రయించిన వైనం**

**- పుస్తకాల ఖరీదే వేలలో..**

**- స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్**




చేవెళ్ల, జూలై 26 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. అనుమతుల్లేకుండా సీబీఎస్ఈ సిలబస్ బోధన అంటూ తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నది. ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు, డ్రెస్సులు అమ్మొద్దని ఉన్న నిబంధనలను ఉల్లంఘన చేస్తుంది. ఆ స్కూల్ కు సమీపంలో ఉన్న ఓ అద్దె సెటర్ లో యూనిఫామ్ లను విక్రయించడం గమనార్హం. అదేవిధంగా విద్యాధికారులంతా మావాళ్లే మమ్మల్ని ఎవరు కూడా ఏమి చేయలేరు అనే చందంగా సీబీఎస్ఈ పుస్తకాలంటూ సొంతంగా స్కూల్ పేరుతో ముద్రణ చేసిన పుస్తకాలను పాఠశాలలోనే విక్రయం చేశారు. ఇది విద్యార్థుల పుస్తకాలను చూస్తే తేటతెల్లమైంది. అయినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పుస్తకాల అమ్మకాన్ని విద్యార్థి సంఘాలు పట్టిస్తున్నా విద్యాధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఎస్ఈ సిలబస్ పేరిట ఒక్కో తరగతికి ఒక్కో విధంగా వేలల్లో ఫీజు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఎస్ఈ సిలబస్ కు సంబంధించి ఉండాల్సిన నిబంధనలేవీ ఈ పాఠశాలలు పాటించడం లేదని, సీబీఎస్ఈ పాఠశాలకు విశాల భవనం, పదో తరగతి, ఇంటర్ విద్య అందులోనే ఉండాలని, జాతీయ స్థాయి అనుమతులు ఉండాలన్నారు. అమనుతులు రాకుండానే సీబీఎస్ఈ అని చెప్పి పుస్తకాలను కూడా పాఠశాల వారే తయారుచేసి విక్రయించారన్నారు. ఇదంతా కళ్లముందే జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమంగా సీబీఎస్ఈ సిలబస్ పుస్తకాలంటూ పాఠశాల పేరుతో ముద్రణ చేసి వేల రూపాయలకు అమ్మకాలు జరిపి విద్యార్థుల తల్లిదండ్రులను అప్పులపాలు చేశారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ డీఈవో పూర్తి స్థాయిలో విచారణ జరిపి సిల్వర్ డేల్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, తేజ, మణి, గురుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధం విజయోత్సవం 25 ఏళ్ల సందర్భంగా మహేశ్వరంలో భారీ ర్యాలీ




మహేశ్వరం, జూలై 26 నిజం, న్యూస్ ప్రతినిధి: తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీని మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో శ్రీ అక్షర హై స్కూల్ విద్యార్థులు, మహేశ్వరం పోలీసులు, గ్రామ ప్రజల సమక్షంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు . శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25 ఏళ్ల సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో మహేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధం జరిగి 2024 సంవత్సరానికి 25 ఏళ్లు పూర్తి అయ్యిందని కార్గిల్ విజయ్ దివస్ సైనిక దళాల అసాధారణ పరాక్రమానికి నిదర్శనమని ఈరోజు భారత సైనికుల విజయానికి అంకితం చేయబడిందని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధం విజయం సైనికుల పరాక్రమానికి దేశ గౌరవానికి చిహ్నమని తెలిపారు. దేశ రక్షణ కొరకు ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీ అక్షర హై స్కూల్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతబట్టి అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ, జాతీయ జెండాలను చేతబట్టి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీసీసీ స్టేట్ కో-ఆర్డినేటర్ డిల్లీ శివకుమార్, టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్, టీసీసీ మెంబర్ తాళ్ల నరేందర్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, గారు, శ్రీ అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ కానపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణ‌ను కోరిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



**- చుకు చుకు రైలు త్వరలో వస్తుంది**

కల్వకుర్తి జులై 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రాంత ప్రజల గత కొన్ని సంవత్సరాల కోరిక గద్వాల నుండి మాచర్ల రైల్వే లైన్ ఆ కల ఇప్పుడు నెరవేరాబోతుంది . బిజెపి నాయకుడు జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అధ్యక్షతన నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నాయకులు ఢిల్లీలో ని జాతీయ రైల్వే శాఖ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణ కి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి నేతృత్వంలో మెమొరండం ఇవ్వడం జరిగింది.కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి పూర్తి వివరాలు నూతన రైల్వే లైన్లు ఏర్పాట్లు మంజూరు చేయాలని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరించడం జరిగింది. సూర్యాపేట, నల్గొండ,దేవరకొండ, కల్వకుర్తి,నాగర్ కర్నూల్, గద్వాల్ నూతన రైల్వే లైన్ మంజూరు చేయాలని వారికీ వినతిపత్రం అందజేయడం జరిగింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆ ప్రాంతంలో సర్వే చేపడుతామణి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లెటి సుధాకర్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయండి



**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్**

కల్వకుర్తి తలకొండపల్లి జులై 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని కుట్ర చౌరస్తా వద్ద ఈనెల జులై 28వ తేదీన కీర్తిశేషులు ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ %ఽ% ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో సుమారు 15వేల మందితో బహిరంగ సభలో పాల్గొనటానికి కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి విచ్చే వచ్చేయనున్న నల్లమల్ల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ను విజయవంతం చేయవలసిందిగా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ,పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, కోరుచున్నాము.

# రఘుపతిపేట్ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి - సిపిఎం నాయకులు



**- బ్రిడ్జి పనిలో వెంటనే ప్రారంభించాలి అని డిమాండ్**

కల్వకుర్తి మండలం రఘుపతిపేట జూలై 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం పరిధిలోని రఘుపతిపేట్ గ్రామంలో కల్వకుర్తి తెలకపల్లి ప్రధాన రహదారి రహదారి పై ఉన్న దుందుభి వాగు వర్షాకాలంలో వర్షాల వల్ల వాగు ఉధృతి కొనసాగితే ప్రజలు వాహనదారులు బస్సులు రాకపోకలు దాదాపు అవసరమైతే రెండు నెలలు కూడా దాట రాకుండా ఉండే పరిస్థితి ఉంటుందని అదేవిధంగా గ్రామస్తులు వ్యవసాయ పనులు చేసుకోవడానికి పొలాలకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు,యు.పి.ఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సి. బాల్ రెడ్డి తెలిపారు. ఈ రోడ్డు మార్గం గుండా మూడు నియోజకవర్గాల ప్రజలు రవాణా కొనసాగిస్తారని బ్రిడ్జి నిర్మాణం శాంక్షన్ అయ్యి సంవత్సరం గడుస్తున్న పనులు ప్రారంభించడం లేదని వారన్నారు. ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం మెరుగు పరచడం కోసం ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు అశోక్, లక్ష్మయ్య, రఘుపతిపేట్ గ్రామస్తులు అంజయ్య గౌడ్, ఏసు భీమయ్య కృష్ణాజి కెవిపిఎస్ నాయకులు మల్లేష్ , ఇదమయ్య శంకర్, వడ్డెమాన్ శేఖర్, సిఐటియు రాముడు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో డివిజన్ అభివృద్ధి, పలు సమస్యల పై గళమెత్తిన కార్పొరేటర్ భూక్య సుమన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26( నిజం న్యూస్ )బోడుప్పల్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ భూక్య సుమన్ పాల్గొని 21 డివిజన్ అభివృద్ధి, పలు సమస్యలపై మాట్లాడారు, ముఖ్యంగా పారిశుద్ధ్యం, కుక్కల నియంత్రణ, పార్క్ ల అభివృద్ధి గురించి ప్రత్యేకంగా మాట్లాడారు, అందుకు కౌన్సిల్ సభ్యులు మద్దతు తెలుపగా, మేయర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# బడ్జెట్ కేటాయింపులో నిరాశనగ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 26 (నిజం చెపుతాం న్యూస్)రాష్ట్ర బడ్జెట్లో బాన్సువాడ కు ఇచ్చింది గాడిద గుడ్డుబాన్సువాడ మండల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం , భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కార్యకర్తలు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయించింది గాడిద గుడ్డు అని ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేశారు మరి రాష్ట్ర బడ్జెట్లో బాన్సువాడకు ముఖ్యమంత్రి కేటాయించిన నిధులు గాడిద గుడ్డు అని అన్నారు ఇటీవల పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడకు నిధులు రప్పించడంలో విఫలమైనందుకు బాన్సువాడ బచావో పోచారం హటావో అనే నినాదాలు చేశారు రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు కేటాయిస్తా మొన్న బడ్జెట్ని మార్చి ఒకే వర్గానికి మూడు వేల కోట్ల పైచిలుకు కేటాయించి ఒక వర్గం మెప్పుకోసం ప్రయత్నిస్తున్నట్టు కనబడుతుందన్నారు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో ఒకే వర్గము యొక్క ఓట్లతో రాష్ట్ర ప్రభుత్వం గెలిచినట్టు భావిస్తుందని అన్నారు రుణమాఫీ విషయంలో కూడా అర్హులైన రైతులకు రుణమాఫీ జరగడంలేదని బోనస్ 500 రూపాయల రైతు భరోసా 15000 ఇస్తానన్న విషయాన్ని పక్కన పెట్టి రుణమాఫీ సంబరాలు చేస్తున్నారన అసెంబ్లీ కన్వీనర్ గుడు గుట్ల శ్రీనివాస్ విమర్శించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు బడ్జెట్ లో నిధులు ఎక్కడ కేటాయించారో చెప్పాలని అన్నారు మహిళలకి ఇస్తా అన్న 2500 ఆర్థిక సహాయం ఏమైందని ప్రశ్నించారు పాలనాపరమైన విషయాలను ప్రజల దృష్టికి తీసుకుపోకుండా కేంద్రం ఏమీ చేయలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఈ కార్యక్రమంలో, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ శంకర్ గౌడ్ గంగారెడ్డి బోర్లం సాయి రెడ్డి మండల ఉపాధ్యక్షుడు అక్కంగారి దత్తు హనుమాన్లు సాయిరాం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్ లో మహిళలకు మొండిచేయి ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ రాష్ట్ర మహిళామోర్చ

**- బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26,( నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొండిచే ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,బడ్జెట్ లో మహిళా లోకం పై చిన్నచూపు ఇచ్చిన గ్యారంటీలు గాలికి వదిలి మహిళలకు అన్యాయం చేసారు.మహిళలకు 4 వేల పెన్షన్ ఎప్పటినుండి ఇస్తారో చెప్పలేదు ప్రస్తావనకు రాని ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు.విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీ ల ఊసే లేదు అడ్రస్ లేని విద్యార్థినులకు 5 లక్షల భరోసా కార్డు ఎన్నికల ముందు 6 గ్యారంటీల పేరుతో మహిళలకు హామీలు ఇచ్చిన సోనియా, ప్రియాంక గాంధీ లు సమాధానం చెప్పుతారా లేక ప్రభుత్వంలో ఉన్న మహిళా మంత్రులు సమాధానం చెప్పుతారా అని బీజేపీ మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్. శిల్పా రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వాన్ని దుయ్యాపట్టారు. బడ్జెట్ లో తెలంగాణ మహిళలకు తీరని అన్యాయం చేసారని. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించింది .ఈ కార్యక్రమాన్ని అనుసరించి మహిళ మోర్చా ఆధ్వర్యంలో తెలుగుతల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టడం జరిగింది.

# రామంతపూర్ లో కార్గిల్ విజయ్ దివాస్, ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26 ( నిజం న్యూస్) శుక్రవారం ఉదయం రామంతపూర్ లోని శివాజీ విగ్రహం దగ్గర కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, హాజరయ్యారు, బిజెపి సీనియర్ నాయకులు తిండిరు హనుమంతరావు కార్గిల్లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు, అనంతరము ఈ సందర్భంగా బెతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ 1999 జులై 26 లడక్ ఉత్తర జిల్లా కార్గిల్లోని ద్రాస్( కార్గిల్ ) పర్వతశ్రేణుల్లో 4875 పాయింట్ పై విజయం సాధించారు ఈ బట్టలియనుకు కెప్టెన్ అయిన విక్రమ్ బాత్రా నాయకుడు వహించారని చెప్పారు, ఆయన పాకిస్తాన్ బంకర్లను ఆక్రమించుకుంటూ వారి మన్ననలు పొందినారు వారి బెటాలియన్ లో వారి మన్ననలు పొందినారు, వారి బటానియన్ వారు ఆయనను పేర్చ అని ముద్దుగా పిలిచేవారని అన్నారు ఈ కార్గిల్ ఎల్ఓసిపై 1998లో వాజ్పేయి నాయకత్వంలో ఒప్పందం జరిగింది కానీ పాకిస్తాన్ కుట్రల కారణంగా 1998 1999 మధ్యన చలికాలంలో మిలిటెంట్ రూపంలో మన భూభాగంలోనికి చొచ్చుకు వచ్చినారు, విధి లేని పరిస్థితులలో భారత్ యుద్ధం చేసిందని అన్నారు, ఆ యుద్ధంలో 527 మంది మన సైనికులు వీర మరణం పొందారు 1350 కి పైగా సైనికులు క్షతగాత్రులైనారని ఆఖరికి మన వీర జవాన్లు మన భూభాగాన్ని స్వాధీనం పరుచుకున్నారని అది 26 జూలై 1999 అని అన్నారు, 25వ కార్గిల్ విజయ్ దివాసుగా వారిని భరించుకొని నివాళులు అర్పించారు చివరగా అమర వీరులకు రెండు నిమిషంలో మౌనం పాటించి జోహార్లు అర్పించారు, ఈ కార్యక్రమంలో అప్పిగూడ కార్పొరేటర్ కక్కిరిని చేతన మా మాజీ కౌన్సిలర్ తినరు హనుమంతరావు బిజెపి సీనియర్ నాయకులు బి చంద్రమౌళి బద్దం భాస్కర్ రెడ్డి కాటిపల్లి రవీందర్ రెడ్డి మారనేని ఫణిందర్ , బేక్కిరి రవీందర్ రెడ్డి, తిండేరు సురేఖ శైలేష్ రెడ్డి సోను శీను అరవింద్ ఎల్లా చారి నరేష్ ముదిరాజ్ నందిగంటి శివ సందీప్ యాదవ్ మురళి మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 25 (నిజం న్యూస్ )వనమహోత్సవం కా ం ్ య ( క ్ వ ా న ి ్ విజయవంతం చేసేందుకు ఎంపీడీవోలు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఎం, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో 100% మొక్కలు నాటే కార్యక్రమం ఎంపీడీవోలదే బాధ్యత అన్నారు. ప్రతి మండలంలో నిర్దేశించిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటాలని ఆదేశించారు. మహిళా శక్తి గురించి మాట్లాడుతూ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఏపీఎంలు ఐడెంటిఫికేషన్ చేయాలన్నారు. వాటి ఇంప్లిమెంట్ గ్రౌండ్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. పౌల్ట్రీ తదితర వాటికి శిక్షణ ఇప్పించాలన్నారు. షెడ్యూల్డ్ ప్రకారం పని చేయాలన్నారు. ఈ సందర్భంగా మీ సేవపై ఆరా తీశారు. అదనపు కలెక్టర్ మయాంక మిత్తల్ మాట్లాడుతూ 100% మొక్కలు నాటి జియో టాకింగ్ చేయాలన్నారు. జియో టాకింగ్ రిపోర్ట్ అలసత్వం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ టి ఓ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తుల పరిష్కారంపై ఆరా తీశారు. అనంతరం మొబైల్ శక్తి ప్రోగ్రాం క్రింద ఎంటర్ప్రైజ్ ఫైనాన్స్, మైక్రోఫోల్డ్ ఎంటర్ప్రైజ్, ఎమ్మెస్ సెంటర్, పౌల్ట్రీ, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఎం ఎస్ ఎం ఎమ్మెస్సీ, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర వాటిపై చర్చించారు.ఈ సమావేశం లో ట్రైని కలెక్టర్ గారిమా నరుల, డి. ఆర్. డి. ఎ. రాజేశ్వరి, అడిషనల్ డి. ఆర్. డి. ఎ. అంజయ్య, మున్సిపల్ కమీషనర్లు ఎం. పి. డి. ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి.. గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26,( నిజం న్యూస్ )కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో మా అందరిపై కోపం ఉంటే మా మీదే చూపించాలి తప్పా రైతుల మీద కాదని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి మండిపడ్డారు..కాళేశ్వరం నుంచి నీళ్లను లిఫ్ట్ చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని భయపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో కేసీఆర్ ను బద్నాం చేశాం.. ఇప్పుడు నీళ్లను లిఫ్ట్ చేస్తే ఎట్లా అని తేలు కుట్టిన దొంగల్లాగా కాంగ్రెసోళ్ల పరిస్థితి మారిపోయిందిరాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు.. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్ను బద్నాం చేయాలనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయడం లేదు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర ప్రచారాలు ఆపి .. నీటి పంపింగ్ మొదలుపెట్టాలని తెలియజేశారు..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో రైతులకు నీళ్లు అందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మి పంప్ హౌస్ వద్ద 17 పంపులు రెడీగా ఉన్నాయని వెంటనే పంపులను ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.ఇప్పటికే నియోజకవర్గలలో చాలా వరకు రైతులు వేల ఎకరాల్లో నాట్లు, పంటలు వేసి ఉన్నారన్నారు. నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు..

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26,( నిజం న్యూస్)ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్ర వారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిరి గార్డెన్ లో జరిగిన ప్రధానోపాధ్యాయులు %ళ% ఎఫ్ ఎ సి %రి% జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చర్లపల్లి విజయ్ కుమార్ వారి పదవి కాలాన్ని ముగించుకునందున పదవి విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కుషాయిగూడ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం బోనాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26,( నిజం న్యూస్ )కుషాయిగూడ శ్రీ కంఠ మహేశ్వరస్వామి దేవస్థానం బోనాలు పురస్కరించుకొని బోనాల పండగకు ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానించిన దేవస్థాన సభ్యులు కాసుల రవీందర్ గౌడ్, పనగట్ల చక్రపాణి గౌడ్, మేకపోతుల లక్ష్మణ్ గౌడ్, బుడంపల్లి రఘుపతి గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాజా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



వెల్గటూర్ జులై 25(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలంలోని స్థానిక తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెరుగు మురళి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, గుమ్ముల వెంకటేష్, బందెల ఉదయ్,రాందేని కోటయ్య,వేముల ప్రవీణ్, అఫ్సర్, లకుమాళ్ళ సాయి, మూగల శేఖర్,గుమ్ముల తిరుమలేష్, గోపతి నరేష్,గాజుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు